



AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 251 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 19 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,




## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం.. రూ. 99 కే నాణ్యమైన మద్యం

### బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌పై కూడా చర్చించిన కేబినెట్

### వాలంటీర్ వ్యవస్థపై సుదీర్ఘంగా చర్చ

అమరావతి

అమరావతిలోని సచివాలయం వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో నూతన మద్యం పాలసీ, వాలంటీర్ వ్యవస్థపై సుదీర్ఘ చర్చ జరిగింది. అలాగే మరికొన్ని అంశాలపై కూడా మంత్రులతో సీఎం చర్చించారు. చివరకు ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇందులో కొత్తం మద్యం పాలసీకి ఆమోదం తెలిపింది. అలాగే నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచాలని, సగటున మద్యం ధర రూ. 99 గా(క్వాటర్) ఉండాలని కేబినెట్ నిర్ణయం



## పారిశ్రామికవేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరి: సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



తెలంగాణ


ప్రపంచంతో పోటీ పడేలా నాటి ప్రధాని పీవీ నరసింహారావు దేశంలో ఆర్థిక విధానాలను తీసుకొచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంస్‌ఎంఈ పాలసీ–2024 అవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన కృషిని ఎవరూ మరువలేరని అన్నారు. విధానపరమైన రూపకల్పనలు లేకుండా రాష్ట్రంలో అభివృద్ధి చెందదని తెలిపారు. ప్రభుత్వం విధానాలను

## జగన్‌కు మరో బిగ్ షాక్..

### వైసీపీ పార్టీకి బాలినేని శ్రీనివాస్ రెడ్డి రాజీనామా

అమరావతి

2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీ పార్టీ కి భారీ షాక్ లు తగులుతున్నాయి. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన పలువురు రాజీనామా చేయగా..



ఈ రోజు వైసీపీలో కీలక నేతగా ఉన్న బాలినేని శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. పలు కారణాల వల్ల తాను రాజీనామా చేస్తున్నట్లు మీడియా వేదికగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాలు, బంధుత్వాలు వేరు వేరు అని, జగన్.నిర్ణయాలు సరిగ్గా లేనప్పుడు తాను వ్యతిరేకించానని, రాజకీయాల్లో భాష గౌరవంగా, హుందాతనంగా ఉండాలని, విలువలను కాపాడాల్సిన బాధ్యత మన పైనే ఉందని, ఆ విలువలను నమ్ముకుని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. రెండుసార్లు మంత్రిగా కూడా పనిచేశానని ఇప్పుడు కొన్ని కారణాలతో పార్టీ వీడుతున్నానన్నారు. అలాగే తన రాజీనామా లేఖను మాజీ సీఎం, వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు పంపినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే రేపు(గురువారం) బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేన ధినేత, డిప్యూటీ సీఎం పవన్

## మా మూడు పార్టీల కలయిక శాశ్వతంగా ఉండాలి : చంద్రబాబు

### కూటమి 100 రోజుల పాలనపై

### ప్రజల్లోకి సోషల్ మీడియా ద్వారా మరింతగా తీసుకువెళ్లాలి -పురందేశ్వరి

### పార్టీలు వేరైనా.. ఆత్మ ఒకటే : పవన్ కళ్యాణ్

### గ్యాస్ సిలిండర్ల పంపిణీతో ప్రారంభించి

### ఒక్కోటిగా ఎన్నికల హామీలను అమలు చేస్తా






# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం.. రూ. 99 కే నాణ్యమైన మద్యం

తీసుకుంది. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. వంద లోపు నాణ్యమైన మద్యం అందుబాటులోకి రావడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో తీసుకున్న నిర్ణయాలు, పారిశ్రామిక అభివృద్ధి రేటు, విద్యుత్ సంస్కరణలపై కూడా మంత్రిమండలి చర్చించింది. అనంతరం వరదల సమయంలో కేంద్రం చేసిన సాయానికి మంత్రి మండలి ధన్యవాదాలు తెలిపింది. వరద నష్టంపై, నష్ట పరిహారంపై కూడా అదే స్థాయిలో కేంద్రం ఆదుకోవాలని కోరారు. చివరిగా మంత్రుల గ్రాఫ్, ఎమ్మెల్యేల పని తీరుపై అన్నింటిపై చంద్రబాబు ఆరా తీశారు. ఇక జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ మంత్రుల గ్రాఫ్‌ను చంద్రబాబుకు అందజేశారు. అంతేకాకుండా వివిధ మంత్రిత్వ శాఖల నివేదికల అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని నిర్ణయించారు. కౌలు రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకోగా.. వాలంటీర్ వ్యవస్థపై సూదీర్ఘంగా చర్చ, బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌పై కూడా చర్చించిన కేబినెట్.. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# పారిశ్రామికవేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరి: సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

కొనసాగించినప్పుడే రాష్ట్రం డెవలప్ అవుతుందని పేర్కొన్నారు. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పాలకులు మారినా.. విధానాలు మాత్రం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. 1994-2004 మధ్య కాలంలో చంద్రబాబు ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. 2004 తరువాత కూడా మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వాటిని కొనసాగించారని పేర్కొన్నారు. మంచి పనులు ఎవరు చేసినా.. వాటిని కొనసాగిస్తామని తెలిపారు. సమగ్ర అధ్యయనంతో ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ఉంటుందని అన్నారు. అదేవిధంగా పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు తెలంగాణ వడ్డించిన విస్తరి అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడేందుకు కొత్తగా ఫ్యూచర్ సిటీ ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మూసీ నది ప్రక్షాళన చేపట్టామని అన్నారు. మూసీ అంటే మురికి కూపం కాదని త్వరలోనే నిరూపిస్తామని అన్నారు. ప్రపంచ పర్యాటకులు మూసీని వచ్చి చూసేలా తయారు చేస్తామని, అమెరికా, లండన్ మాదిరిగా నదిని తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ అన్నారు. ఒకప్పుడు కృష్ణా జిల్లా లో ఎకరం అమ్మితే.. హైదరాబాద్ లో ఎకరాలకు ఎకరాలు కొనేవాళ్లని గుర్తు చేశారు. నేడు ఆ పరిస్థితి లేదని, ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీ లో 100 ఎకరాలు కొనొచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని, రైతుల అభ్యున్నతి దృష్టిని పెట్టుకునే వారికి రూ.2 లక్షల రుణమాఫీ చేశామని స్పష్టం చేశారు. అయినా రైతుల కష్టాలు తీరడం లేదని అన్నారు. ఒక కుటుంబంలో అంతా వ్యవసాయానికే పరిమితం కావొద్దని, ఆ పని కొనసాగిస్తేనే ఇతర రంగాలపై దృష్టి సారించాలని సూచించారు.

# జమిలి ఎన్నికలపై కేంద్ర కేబినెట్ ఆమోదం

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నేడు కేంద్ర కేబినెట్ ప్రత్యేక సమావేశమయింది. ఈ సమావేశంలో రామ్ నాథ్ కోవింద్ కమిటీ సమర్పించిన జమిలి ఎన్నికలపై కేబినెట్ ఆమోదం తెలిపింది. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ వలన ఖర్చు, సమయం కలిసి వస్తుందని మంత్రి వర్గం అభిప్రాయం వ్యక్తం చేసింది. అలాగే చదరుని నుండి రాళ్ళు, మట్టి భూమి మీదికి తీసుకు వచ్చే చంద్రయాన్-4 ప్రయోగానికి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చంద్రయాన్ ప్రయోగాన్ని గగన్ యాన్, శుక్రయాన్ కు విస్తరించనున్నట్లు పేర్కొంది. మరియు పీఎం ఆశా పథకానికి రూ.35 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.79,156 కోట్ల కేటాయింపులు చేశారు. అంతేకాకుండా ఎన్జీఎల్‌వి(%చీ+బూూ%) వాహననౌకకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేస్తూ నిర్ణయం తీసుకుంది.

# దేశంలో జమిలి ఎన్నికలు సాధ్యం కావు: మల్లికార్జున్.ఖర్గే

ఢిల్లీ

వన్ నేషన్, వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికలను) నిర్వహించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎప్పటి నుంచి ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే వన్ నేషన్, %బాఅవ% ఎలక్షన్ నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్నే తృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కాగా జమిలి ఎన్నికలపై రామ్‌నాథ్ కోవింద్ కమిటీ రూపొందించిన నివేదికకు బుధవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన బిల్లును వచ్చే శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టబోతున్నట్లు తెలుస్తోంది. కాగా కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించింది. కేబినెట్ నిర్ణయంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. జమిలి ఎన్నికలు దేశంలో సాధ్యం కావని.. కేంద్రం ప్రతిపాదనను ఎవరూ అంగీకరించరని.. దేశంలోని సమస్యలను పక్కదారి పట్టించేందుకే జమిలి ఎన్నికల ప్రస్తావన బీజేపీ ప్రభుత్వం తెరమీదకు తీసుకొచ్చిందని మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు.

# కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ.. ఎస్సీ, ఎస్టీలతో పాటు వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్

. మాదాపూర్

ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపన, అభివృద్ధి దిశగా చర్యలకు పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీని తీసుకువచ్చింది. ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మాదాపూర్ శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఈ పాలసీని సీఎం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ అధికారులు, పరిశ్రమల శాఖకు సంబంధించిన 22 అసోసియేషన్స్ ప్రతినిధులు, ఉత్సాహవంతులైన పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

ఆరు సమస్యలు.. 40 ప్రతిపాదనలు: ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న ఆరు అడ్డంకులను ఈ కొత్త పాలసీ ద్వారా ప్రభుత్వం గుర్తించింది. 1)భూమి సౌలభ్యత, 2)మూలధన లభ్యత, 3)ముడిపదార్థాల అందుబాటు, 4)శ్రామిక శక్తి కొరత, 5)సాంకేతిక సౌలభ్యత లేకపోవడం, 5) మార్కెట్ లతో అనుసంధానం లేకపోవడం వంటి అంశాలు తెలంగాణలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ అడ్డంకులను తొలగించడానికి 40 ప్రతిపాదనలు చేసింది. సరసమైన ధరలకు భూమిని అందించడం, ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచడం, ముడి పదార్థాల లభ్యతను అందుబాటులో ఉంచడం, నైపుణ్యం గల కార్మికుల లభ్యత మెరుగుపరచడం, నూతన సాంకేతికతను ప్రోత్సహించడం, మార్కెట్ లతో అనుసంధానత మెరుగుపరచడం వంటి అంశాలతో ఎంఎస్ఎంఈలకు దన్నుగా నిలవబోతున్నట్లు పాలసీలో పేర్కొంది.

# కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ.. ఎస్సీ, ఎస్టీలతో పాటు వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్

బుధవారం ఆవిష్కరించారు. మాదాపూర్ శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఈ పాలసీని సీఎం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ అధికారులు, పరిశ్రమల శాఖకు సంబంధించిన 22 అసోసియేషన్స్ ప్రతినిధులు, ఉత్సాహవంతులైన పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

ఆరు సమస్యలు.. 40 ప్రతిపాదనలు:

ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న ఆరు అడ్డంకులను ఈ కొత్త పాలసీ ద్వారా ప్రభుత్వం గుర్తించింది. 1)భూమి సౌలభ్యత, 2)మూలధన లభ్యత, 3)ముడిపదార్థాల అందుబాటు, 4)శ్రామిక శక్తి కొరత, 5)సాంకేతిక సౌలభ్యత లేకపోవడం, 5) మార్కెట్ లతో అనుసంధానం లేకపోవడం వంటి అంశాలు తెలంగాణలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ అడ్డంకులను తొలగించడానికి 40 ప్రతిపాదనలు చేసింది. సరసమైన ధరలకు భూమిని అందించడం, ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచడం, ముడి పదార్థాల లభ్యతను అందుబాటులో ఉంచడం, నైపుణ్యం గల కార్మికుల లభ్యత మెరుగుపరచడం, నూతన సాంకేతికతను ప్రోత్సహించడం, మార్కెట్ లతో అనుసంధానత మెరుగుపరచడం వంటి అంశాలతో ఎంఎస్ఎంఈలకు దన్నుగా నిలవబోతున్నట్లు పాలసీలో పేర్కొంది.

మహిళలు, ఎస్సీ ఎస్టీలకు ప్లాట్లు రిజర్వు:

ప్రభుత్వం నిర్మించాలని భావిస్తున్న ప్రతి పారిశ్రామిక పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈల కోసం రిజర్వు చేయనున్నట్లు కొత్త పాలసీలో ప్రభుత్వం స్పష్టం చేసింది. వచ్చే ఐదేళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామికి పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య 10 పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నదని తెలిపింది. ఈ 10 పారిశ్రామిక పార్కులలో 5 ఎంఎస్ఎంఈ పార్కులు ఉండనుండగా వీటిలోని ప్రతి ఎంఎస్ఎంఈ పార్కులో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు 15 శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రిజర్వ్ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అలాగే ఎంఎస్ఎంఈలను సమర్థవంతంగా అమలుపరిచి నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నదని, ఎంఎస్ఎంఈల కోసం ప్రభుత్వం 24/7 పని చేయనున్నదని పేర్కొంది.

టీఎస్ ఐ పాస్ తో పెద్ద కంపెనీలకే ప్రయోజనం:జయేశ్ రంజన్

గతంలో ఉన్న ఉన్న టీఎస్ ఐపాస్ పాలసీ వల్ల పెద్ద పెద్ద కంపెనీలకే ప్రయోజనం ఉందని అందువల్ల కొత్త ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈల కోసం పాలసీ ఉండాలని సూచించారని ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు. దేశంలో ఎంఎస్ఎంఈలకు సంబంధించి మన రాష్ట్రం మధ్యస్థంగా ఉందని ఈ పరిస్థితి నుంచి మెరుగు పడేలా ఈ నూతన పాలసీ రూపొందించామన్నారు. కంపెనీలు, సంస్థలతో పోలిస్తే ఎంఎస్ఎంఈలు అనేక సవాళ్లు, సమస్యలు ఎదుర్కొంటున్నాయని వీటిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందిచాలనేది ఈ పాలసీలో పొందుపరిచామన్నారు. ఈ ఎంఎస్ఎంఈలకు మానవ వనరులు అందుబాటులో ఉండాలని చూస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల కంటే మెరుగైన ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించామన్నారు. నూతన ఎంఎస్ఎంఈ పాలసీపై చాల నమ్మకం ఉందన్నారు. ఈ పాలసీని అమలు చేసేందుకు పరిశ్రమల శాఖ నుంచి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

# మా మూడు పార్టీల కలయిక శాశ్వతంగా ఉండాలి : చంద్రబాబు

అమరావతి

చంద్రబాబుకు భయం లేదు.. ఆయన జైలులో ఉన్నప్పుడు షూటింగ్ లు కూడా చేయలేకపోయాను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్ భేటీ అనంతరం విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడారు పవన్ కళ్యాణ్.

ముఖ్యంగా రాష్ట్రంలో 6 నెలల్లో ప్రభుత్వం మారుతుందని అప్పుడే చెప్పాను. మంచి మనస్సు ఉండవచ్చు.. ప్రతిభ అనుభవం లేనప్పుడు ఎవ్వరికైనా కష్టం అవుతుంది. పెన్షన్లు రూ.4వేలు ఇవ్వడం ఒక ఎత్తయితే.. ఒకే రోజు అందరికీ ఇవ్వడం తిరుగులేని చరిత్ర అన్నారు. మొదటినెల ఒకేరోజు రూ.7వేల పెన్షన్ అందించినందుకు సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు.

వాస్తవానికి పెన్షన్లు పెంచాలంటే ఖజానాల్లో డబ్బులు లేవు. రాజకీయాల్లో అవమానాలుంటాయి.. భరించి ముందుకెళ్లాలని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పుడు పెన్షన్లుపెంచామని తెలిపారు. అన్నా క్యాంటీన్లను ప్రారంభించిన తరువాత లైన్ లో ఉన్నారు. గత ప్రభుత్వం ఎలా తీసేసిందని నా కడుపు తరుక్కుపోయింది. నేతల సమిష్టి కృషితోనే ఎన్నికల్లో గెలిచాం. చంద్రబాబుకు మద్దతుగా నిలబడితే నన్ను ఇబ్బంది పెట్టారు.ల్యాండ్ టైట్లింగ్ రద్దు చేసి గొప్ప నిర్ణయం తీసుకున్నారు.వరదల్లో చంద్రబాబు పడిన కష్టం మామూలు కష్టం కాదు. అధికార యంత్రాంగంలో మందకోడితనం వచ్చేసింది. మందకోడిగా ఉన్న అధికారులను అంకుశం పెట్టి పొడవాల్సి ఉంది. కానీ వరదల్లో కష్టపడుతున్న చంద్రబాబు ను విమర్శిస్తుంటే బాధేస్తోంది అని అన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. రాష్ట్రంలో అధికారం కూటమిదైనా.. స్థానిక సంస్థల్లో వైసీపీ వాళ్లదే అధికారం కదా.. కానీ వరదల సమయంలో విజయవాడ మేయర్ ఏమైపోయారు అని ప్రశ్నించారు పవన్ కళ్యాణ్.

అలాగే అధినేత ఎలా ఉండాలో దేశానికి చూపారు చంద్రబాబు. మాటలు పడడం చంద్రబాబుకు కొత్త కాదు. 100 రోజుల్లో పీఆర్ అండ్ ఆర్డీ శాఖలో కూడా ప్రగతి సాధించాం. పంచాయతీలను బలోపేతం చేయగలిగాం. మొత్తం అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించగలిగాం. మన పార్టీలు వేరైనా.. మనం వేర్వేరు కాదు. మూడు విభిన్నమైన పార్టీలు.. కానీ ఆత్మ ఒకటే. మూడు పార్టీల గుండెచప్పుడు ఒకటే అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

మా మూడు పార్టీల కలయిక శాశ్వతంగా ఉండాలి : చంద్రబాబు

మేం ప్రతిపక్షంలో ఉండగా.. ఎన్నో విమర్శలు చేశాం. కానీ అధికారంలోకి వచ్చాక చూస్తే.. గత పాలకులు ప్రభుత్వాన్ని నడిపిన తీరు చూసి చాలా ఆశ్చర్యమేస్తోంది. ఇంతటి దారుణంగా వ్యవహరిస్తారా..? అని అనిపించింది అంటూ ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాజకీయాల్లో మొట్టమొదటిసారిగా 93 శాతం స్ట్రైక్ రేట్.. 52 శాతం ఓటింగ్ ఎప్పుడూ లేదు. ఎప్పుడూ రానటువంటి విజయం 2024 ఎన్నికల్లో వచ్చింది అని అన్నారు సీఎం. అలాగే మూడు పార్టీలు అనుసరించిన విధానం.. ఏ చిన్నపొరపాటు జరగ్గకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. ప్రవర్తన కూడా అంతే ముఖ్యం. ప్రజామోదం ఉండాలంటే వారు మెచ్చుకునేలా పని చేయాలి అన్నారు. ఇక మూడు పార్టీల కలయిక శాశ్వతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని చంద్రబాబు తెలిపారు. మా మూడు పార్టీలు.. మూడు రకాల స్వభావాలు.. కానీ ఒకటే ఆలోచన. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి చెప్పాలి.. కేంద్ర పథకాల అనుసంధానం గురించి చెప్పాలి

కూటమి 100 రోజుల పాలనపై పురందేశ్వరి కామెంట్స్..!

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయింది. ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం నెరవేర్చిన హామీలను ప్రజల్లోకి సోషల్ మీడియా, ద్వారా మరింతగా తీసుకువెళ్లాలి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పేర్కొన్నారు.

ప్రజలు అద్భుతమైన విజయాన్ని మనకు ఇచ్చారు. మొన్న ప్రజలు ఇచ్చిన ఫలితం జయ అపజయాలతో కూడుకున్న అంశం కాదు. గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి , ఉపాధి అవకాశాలు అన్నదానికి ఆనవాళ్లు లేకుండా పోవడం జరిగింది. ఎవరన్నా గళం విప్పితే వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయడం జరిగింది. వాక్ స్వతంత్రం లేదు, మహిళలపై అఘాయిత్యాలు, నాణ్యత లేని మద్యం సరఫరా లాంటివి ఇబ్బందులు పడ్డారు. ఒకపక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధిని కావాలని ఉద్దేశంతో ఎన్డీఏ కూటమిని గెలిపించారు. గడిచిన వందరోజులు ఆర్థిక శాఖ ఏ విధంగా బలోపేతం చేయాలో చంద్రబాబు 100 రోజులు నుంచి ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రం కూడా రాష్ట్రానికి సహకరించడానికి అన్ని విధాలా ముందుకు వస్తుంది అని పురందేశ్వరి తెలిపారు.

‘ఇది మంచి ప్రభుత్వం’

ఈ సందర్భంగా ముగ్గురు నేతలు ‘ఇది మంచి ప్రభుత్వం’ అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు ప్రసగించారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీతో ప్రారంభించి ఒక్కోటిగా ఎన్నికల హామీలను అమలు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఆయన స్పష్టం చేసారు. కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా తమతమ నియోజకవర్గాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చంద్రబాబు సూచించారు. ఈ ఐదేళ్లపాటు ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని సూచించారు.

# ఫలించిన చామలాపల్లి సర్పంచ్ కృషి



**రెండు గిరిజన గ్రామాలకు మహర్దశ**

**రూ70లక్షలతోత్రాగునీటికల్పనకు రక్షితమంచినీటి పథకాల నిర్మాణం**

పోతుబందిపాలెంవెంకయ్యపాలెం గ్రామాల గిరిజనుల హర్షం

వేపాడ **(అఖండ భూమి)**

మండలంలోని చామలాపల్లి సర్పంచ్ కోలా సతీష్ కృషి ఎట్టకేలకు కార్యరూపం దాల్చింది. ఈ పంచాయతీలో గల పోతుబందిపాలెం, వెంకయ్యపాలెం గిరిజన గ్రామాల దాహార్తి ఇకపై శాశ్వితంగా పరిష్కారం కానుంది. గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్ కోలా సతీష్ కృషి మేరకు ఒక్కో గిరిజన గ్రామానికి రూ 35లక్షలు చొప్పున మొత్తం 70లక్షలు జల్ జీవన్ మిషన్ పథకంలో త్రాగునీటి సౌకర్యం కల్పనకు మంజూరు చేయగా ప్రస్తుతం రక్షిత నీటి పథకం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పోతుబంది పాలెంలో దాదాపుగా రక్షిత మంచినీటి పథకం పనులు పూర్తి కానుండగా వెంకయ్యపాలెంలో ప్రగతిలో ఉన్నాయి. రక్షిత మంచినీటి పథకం నిర్మాణంతో పాటు ఇంటింటి కొలాయిల ఏర్పాటు బోరు బావి డ్రిల్లింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. సర్పంచ్ చొరవతో రక్షిత మంచినీటి పథకాల నిర్మాణం జరగడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేపచెట్టువినాయకుడిమండపం వద్ద భారీ అన్న సంతర్పణ

**సుమారు 3వేల మంది భక్తులు అన్న ప్రసాదాల స్వీకరణ**

**ఈనెల21న మట్టివినాయకుడి అనుపుమహొత్సవం**



వేపాడ **(అఖండ భూమి)**

మండల కేంద్రం వేపాడలో వేపచెట్టు వినాయకుడి మండపం వద్ద బుధవారం భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.సుమారు 3వేలమందికి పైగా వేపాడ వల్లంపూడి, బక్కునాయుడు పేట, వీలుపర్తి, దబ్బిరాజు పేట తదితర గ్రామాలకు చెందిన భక్తులు తరలి వచ్చి స్వామి వారి అన్నప్రసాదాలను స్వీకరించారు.గ్రామానికి చెందిన పెద్దలు ఉల్లింగ అప్పారావు, బోజంకి లక్ష్మణరావు,లెక్కల వెంకటరావు, వంటాకు భాస్కరరావు, బండారు దేముడుబాబు, రంభ దేముడు, రంభదేముడు నాయుడు గ్రామానికి చెందిన ఇతర పెద్దలు, యువతీ యువకులు సహకారంతో మధ్యాహ్నం 12గంటల నుంచి భారీ ఎత్తున అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కాగా ఈనెల 21న ఈ మట్టి వినాయకుడి అనుపుమహొత్సవం అంగరంగ వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# జాకేరు లో నేడు గ్రామ సందర్శన ఎంపీడీవో పట్నాయక్



వేపాడ **(అఖండ భూమి)**

మండలంలోని జాకేరు గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి పట్నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కు నివేదించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# కుమ్మపల్లిలో ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

## హాజరైన తల్లులు బాలింతలు గర్భిణీలు

వేపాడ **(అఖండ భూమి)**




మండలంలోని కుమ్మపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.పంచాయతీలోని మూడు అంగన్వాడి కేంద్రాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు డెక్క బుచ్చమ్మ, డెక్క ఈశ్వరమ్మ, లెక్కల నూకరత్నం తదితరుల సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గర్భిణీలు బాలింతలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడిల ఆయాలు పాల్గొనగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి జరిగే మేలుపై అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, పాలు, గ్రుడ్లను ఈ సందర్భంగా ప్రదర్శించారు. వాటి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ మాసోత్సవాలలో కుమ్మపల్లి, పైలకొంపలకు చెందిన తల్లులు బాలింతలు గర్భిణీలు పిల్లలు పాల్గొన్నారు.

# ఇదేనా స్వచ్ఛత హీ సేవ?

# బానాదిలోని ప్రతి రోడ్డులోను ఇదే దుస్థితి!

## భరించలేక పోతున్న దోమల బెడద

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి







వేపాడ **(అఖండ భూమి)**

గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా అధికారులవరకూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉండగా ఎవరికి వారే యమునా తీరుగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.వేపాడ మండలానికి సంబంధించి మండల పంచాయతీ విస్తరణాధికారి గాని కొంతమంది పంచాయతీ కార్యదర్శులు గానీ పారిశుధ్యం పనుల్లో చిత్త శుద్ధి లేకపోవడంతో అనేక గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం పడకేసిందనడంలో సందేహం లేదు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 17నుంచి వచ్చే నెల 2వ తేది వరకూ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నప్పటికీ కొన్ని గ్రామాల్లో మాత్రం తూతూ మంత్రంగానే పనులు జరుగుతున్నాయనడంలో సందేహం లేదు. జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తో పాటు ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి కూడా స్వచ్ఛతలో మనం ముందుండాలని చెబుతున్నప్పటికీ మండలంలోని బానాది పంచాయతీలో స్వచ్ఛతలో బాగా వెనుకబడి ఉన్నామని చెప్పక తప్పదు. అన్ని గ్రామాల్లో 17వ తేది నుంచే కార్యక్రమాలు ప్రారంభించగా ఇక్కడ మాత్రం బుదవారం ఉదయం నుంచి రోడ్లపై బ్లీచింగ్ పౌడర్ జల్లడం విశేషం. ఇదిలా ఉండగా గ్రామంలోని అనేక వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ నిర్వీర్యం కారణంగా సీసీ రోడ్లపైనే మురికి నీరు నిల్వ ఉంటుంది. దాంతో గ్రామంలో దోమల బెడద ఎక్కువై ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారు. ఒకే వ్యక్తికి మూడు గ్రామాలకు పంచాయతీ కార్యదర్శిగా పనిచేయడం వల్లో ఉద్యోగంపై ఖాతరులేనితనమో తెలీదు గాని ఈయన ఇక్కడకు ఇంఛార్జి కార్యదర్శిగా వచ్చిన తర్వాత పంచాయతీలో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఎస్సీ కాలనీని ఆనుకొని ఉన్న కృష్ణంరాజు చెరువు గట్టుపైనే చెత్తా చెదారం డంపింగ్ చేయడం వల్ల అక్కడి ప్రజలు ఒక పక్క దుర్వాసన మరో పక్క దోమల బెడద ఎక్కువై అల్లాడి పోతున్నా పంచాయతీ కార్యదర్శి గాని సర్పంచ్ గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. చిత్త శుద్ధితో వ్యవహరించాల్సిన అదికారులు సైతం పట్టించుకోకపోయినపుడు ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు ఎందుకోసమో వారే తెలుసుకోవాలి.

# సామూహిక కషాయాలు వరిపంటఎంతో మేలు - డిపిఎం ఆనందరావు



వేపాడ **(అఖండ భూమి)**

మండల కేంద్రం లోని ప్రకృతి వ్యవసాయ పంటలను డిపిఎం ఆనందరావు,కొత్తవలస డివిజన్ ఏడిఏ విజయ, మండల వ్యవసాయ శాఖ అధికారి యస్వంత్ రావు బుధవారం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలన చేసి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వరిలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులపైన డిపిఎం ఆనందరావు,ఏడీఏ విజయ రైతులకు క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ద్వారా తయారుచేసిన కషాయాలు వాడడం వలన రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు అధిక ఆదాయాన్ని పొందడానికి, అదేవిధంగా నాణ్యమైన పంట దిగుబడులను తీసుకోవడానికి ప్రకృతి వ్యవసాయం ఎంతగానో ఉపయోగపడుతుందని డీపీఎం ఆనంద్ రావు తెలియజేయడం జరిగింది. అలాగే సోంపురం, జగ్గయ్యపేట గ్రామాల్లో సామూహికంగా పొటాషియం నియంత్రణకు చిన్న చిన్న పురుగుల నివారణకు, తెగుళ్ళ నివారణకు ఉపయోగపడే జిల్లేడు ద్రావణాన్ని సామూహికంగా తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి యస్వంత్ రావు, ఎంటి సన్యాసమ్మ,ఈశ్వర రావు ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాధ్యత రైతు కుటుంభాలకు 14 లక్షల పంపిణీ





వెల్దుర్తి **(అఖండ భూమి)**

మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామములో ఆత్మహత్య చేసుకున్న రెండు రైతు కుటుంబాలకు పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ ఆదేశాలతో బాధిత కుటుంబాలకు మెగా చెక్ ద్వారా 14 లక్షల ఆర్థిక సహాయాన్ని పుల్లగుమ్మి గ్రామములోని రైతు సేవా కేంద్రములో అందజేయడం జరిగింది. ఒక్కొక్క రైతు కుటుంబానికి 7 లక్షల రూపాయల చొప్పున 14 లక్షల రూపాయలు 1.వడ్డే సోంపురం వెంకటేశ్వరమ్మకు 2.చాకలి లక్ష్మీదేవిలకు టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పుల్లగుమ్మి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను ఓదార్చి ప్రభుత్వం రైతుల సంక్షేమములో అన్నీ విధాల ఆదుకుంటుంది కావున క్షణికావేశములో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరిన మండల నాయకులు ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బుతో పిల్లలను బాగా చదివించు కొవాలని టిడిపి సీనియర్ నాయకులు బొమ్మి రెడ్డిపల్లి సుబ్బారాయుడు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తమని ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరగా మంజూరు చేయించిన ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వరమ్మ టిడిపి మండల అధ్యక్షులు, బలరాం గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు, బొమ్మిరెడ్డిపల్లి సుబ్బారాయుడు, పుల్లగుమ్మి నాగేశ్వర రెడ్డి, బోయనపల్లి కాంతా రెడ్డి, వెల్దుర్తి రమా కాంత రెడ్డి, రామళ్లకోట రామకృష్ణ ఆచారి, రత్నపల్లి కృష్ణా రెడ్డి, నర్సాపురం రాజేశ్వర్ రెడ్డి, రత్నపల్లి ఆనంద్, వెల్దుర్తి వీరభద్రుడు, గోవర్ధనగిరి రామ చంద్రుడు , పుల్లగుమ్మి వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర అధికారులు అక్బర్ బాషా, సెక్రెటరీ రహమతుల్లా, ఆర్ ఎస్ కె ఇన్చార్జి నవ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆయా విభాగాలకు సీనియర్ ప్రెసిడెంట్ ఖాళీలను భర్తీ చేయాలి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల లో ఆయా విభాగాలకు సీనియర్ రెసిడెంట్స్ ఖాళీల భర్తీ కి అధికారులు తాజాగా ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులకు ఈ నెల 23 న వాక్-ఇన్ - ఇంటర్వ్యూ నిర్వహించునట్లు కామారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. అనటామి(1), బయో కెమిస్ట్రీ (1), ఫీషలోజి (1), మైక్రో బయాలజీ(1), ఫార్మకోలోజి(1), ఎస్పిఎం(1), పేరెన్సీ(1), మెడిసిన్(1), ఈఎన్ టి,(1), ఆప్టికల్ మోలోజీ(1), జనరల్ మెడిసిన్ (4), జనరల్ సర్జరీ (3), అర్థ పెడిక్(1), ఓబీజీ(5), పీడియాటరీస్(2), రెస్పెక్టరి మెడిసిన్(1), అనేస్తిమ(1), రేడియాలోజి (1) మొత్తం 28 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఎండి, ఎమ్మెస్, డిఎన్బి, పీజీ డిగ్రీ సీనియర్ రెసిడెంట్ పోస్ట్ క్వాలి ఫై 50% మార్కులు సాధించాలని పేర్కొన్నారు.

# ప్రభుత్వం బాధితులను అన్ని విధాలా..ఆదుకుంటుంది.

## జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగోలు పండు.





అమలాపురం (అఖండ భూమి)
అమలాపురం రావుల చెరువు లో జరిగినటువంటి దీపావళి మందుగుండు సామాను తయారు కేంద్రంలో పేలుడు వల్ల ధ్వంసమైన ఇళ్లను, కిమ్స్ లో ఈ ఘటనలో గాయ పడిన వారిని అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు పరామర్శించారు ఈ సందర్భం గా పండు మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఇటు వంటి సంఘటనలు పుణ రావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పండు కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాధ్యత రైతు కుటుంభాలకు 14 లక్షల పంపిణీ



వెల్దుర్తి (అఖండ భూమి)
మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామములో ఆత్మహత్య చేసుకున్న రెండు రైతు కుటుంబాలకు పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ ఆదేశాలతో బాధిత కుటుంబాలకు మెగా చెక్ ద్వారా 14 లక్షల ఆర్థిక సహాయాన్ని పుల్లగుమ్మి గ్రామములోని రైతు సేవా కేంద్రములో అందజేయడం జరిగింది. ఒక్కొక్క రైతు కుటుంబానికి 7 లక్షల రూపాయల చొప్పున 14 లక్షల రూపాయలు 1.వడ్డే సోంపురం వెంకటేశ్వరమ్మకు 2.చాకలి లక్ష్మిదేవిలకు టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పుల్లగుమ్మి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను ఓదార్చి ప్రభుత్వం రైతుల సంక్షేమములో అన్నీ విధాల ఆదుకుంటుంది కావున క్షణికావేశములో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరిన మండల నాయకులు ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బుతో పిల్లలను బాగా చదివించు కొవాలని టిడిపి సీనియర్ నాయకులు బొమ్మి రెడ్డిపల్లి సుబ్బారాయుడు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తమని ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరగా మంజూరు చేయించిన ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వరమ్మ టిడిపి మండల అధ్యక్షులు, బలరాం గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు, బొమ్మిరెడ్డిపల్లి సుబ్బారాయుడు, పుల్లగుమ్మి నాగేశ్వర రెడ్డి, బోయనపల్లి కాంతా రెడ్డి, వెల్దుర్తి రమా కాంత రెడ్డి, రామళ్లకోట రామకృష్ణ ఆచారి, రత్నపల్లి కృష్ణా రెడ్డి, నర్సాపురం రాజేశ్వర్ రెడ్డి, రత్నపల్లి ఆనంద్, వెల్దుర్తి వీరభద్రుడు, గోవర్ధనగిరి రామ చంద్రుడు , పుల్లగుమ్మి వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర అధికారులు అక్బర్ బాషా, సెక్రెటరీ రహమతుల్లా, ఆర్ ఎస్ కె ఇన్చార్జి నవ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## 88మంది రోగులకు కంటి పరీక్షలు
## కంటి ఆపరేషన్ కు 34మందిని ఆస్పత్రికి తరలింపు



వేపాడ (అఖండ భూమి)
మండలంలోని బల్లంకి గ్రామంలో గల విశాఖ డెయిరీ పాల కేంద్రం వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో బల్లంకి, బానాది గ్రామాల్లోని శ్రీ సత్యసాయి సభ్యుల ఆధ్వర్యంలో విశాఖలోని శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రి వైద్యులచే బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో 88మంది కంటి రోగులకు పరీక్షలు జరిపి 34మందిని కంటి వైద్య చికిత్సలు జరిపేందుకు ఎంపిక చేశారు. వీరిని శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి వారి బస్సులో తరలించారు. అలాగే కంటి నరాల చికిత్స కోసం ఇద్దరిని, కంటి పైపొర చికిత్స కోసం ముగ్గురిని, కంటి నీటి కాసుల చికిత్స కోసం ఒకరిని, కంటి రెప్పల చికిత్స కోసం ఒకరిని, చిన్న పిల్లల కంటి చికిత్స కోసం ఒకరిని ప్రముఖ డాక్టర్లచే చికిత్సలు జరిపేందుకు ఆస్పత్రికి తరలించారు. ఈ వైద్య శిబిరంలో శంకర్ ఫౌండేషన్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ జాన్, క్యాంపు మేనేజర్ ఎం. అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ వందన , ఆస్పత్రి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే లైన్ కు ఏ అడ్డంకులు ఉండకూడదు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్..



అమలాపురం (అఖండ భూమి)
కోటిపల్లి – నరసాపు రం రైల్వే లైన్ ఏలైన్మెంట్ ప్రకారం క్షేత్ర స్థాయిలో సంపూర్ణంగా సర్వే చేసి గ్రామాలు మండలాలు వారీగా డివిజన్ స్థాయిలో మ్యాపులతో సహా ఏయే శాఖలకు సంబంధించి ప్రస్తుతం అలైన్మెంట్ లో ఉన్న గ్యాస్ పైప్ లైన్లు వివిధ రహదారులు ఇల్లు భవనాలు వంటి మౌలిక వస తులు తొలగించాల్సి వస్తుందో వాటి పూర్తి వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబం ధిత అధికారులకు ఆదేశిం చారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లో అమలాపురం డివిజన్లోని తాసిల్దార్లు ఆర్డి ఓలతో సమావేశం నిర్వహించి రైల్వే లైన్ ఏలైన్మెంట్ ప్రాథమికంగా నిర్వహించిన తొలి సర్వే నివేదికలపై తాసిల్దా ర్లు ఆర్డీవోలతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే లైన్ ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్నా యో వాటి వివరాలను సర్వే నంబర్లు వారీగా వాటిలో ఉన్న భవనాలు కాలువలు గ్యాస్ ఆర్డబ్ల్యూఎస్ పైప్ లైన్లు రహ దారులు పంట కాలువలు మురుగు కాలువలు మేజర్ ఎలక్ట్రికల్ లైన్లు తదితర వివరాలతో సమగ్రమైన నివేది కను రూపొందించాలని రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు.ఏ శాఖకు సంబం ధించి ఏ యొక్క నిర్మాణాలు అలైన్మెంట్ లో ఉన్నాయో వాటిని పూర్తిగా సర్వే చేసి అవి ఎప్పుడు నిర్మితమయ్యాయి నిర్మాణం విలువ తదితర అంశాలను క్షుణ్ణంగా మ్యాప్లతో సహా రూపొందించాలని తదు పరి మరోమారు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో విపులంగా చర్చించి ఆయా శాఖలకు సమర్పించడం జరుగుతుంద న్నారు అమలాపురం మండ లంలో భట్నవిల్లి కామనగరువు ఇమ్మిడి వరప్పాడు పేరూరు రోళ్ళ పాలెం చింతాడ గరువు, పేరూరు శివారు గ్రామాలు, అల్లవరం మండలంలో బోడస కుర్రు మామిడికుదురు మండ లంలో పెదపట్నం నగరం, గెద్దాడ, రాజోలు మండలంలో శివకోడు చింతపల్లి పాలగుమ్మి బి.సావరం కడలి శివకోడు మలికిపురం మండలంలో మట్టపర్రు గుడిమెల్లంక, గ్రామాలు రైల్వే లైన్ అలైన్మెంట్ లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. పూర్తిస్థాయిలో నివేదిక రూపొందించిన అనంతరం ఏ శాఖకు సంబంధించిన కట్టడాల పై ఆ శాఖకు కూడా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, ఆర్డీవోలు జే వి వి సత్యనారా యణ జి కేశ వర్ధన్ రెడ్డి తాసిల్దార్లు పాల్గొన్నారు.

# క్రీడా ఉత్సవాలను ప్రారంభించిన జడ్పిటిసి....

అమలాపురం (అఖండ భూమి)





డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం,అయినవిల్లి మండలం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురుల స్కూల్ ఆఫ్ ఇండియా గేమ్స్ క్రీడా ఉత్సవాలను జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాస రావు ప్రారంభించారు. కార్య క్రమంలో మండలంలో వివిధ హై స్కూల్ పిఈటి లు,స్కూలు ప్రధానోపాధ్యాయులు దామి శెట్టి బుజ్జి,విద్యార్థిని విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

# డి.బి.లోక్ ను పరామర్శించిన మాజీ మంత్రి. గొల్లపల్లి....




అమలాపురం (అఖండ భూమి)
దళిత ఐక్యవేదిక నాయకులు. న్యాయవాది డి.బి.లోక్ స్వల్ప అస్వస్థత కు లోనుకావడంతో అమలాపురం కిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న డి.బి.లోక్ ను బుధవారం పరామర్శించిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యా రావు ఆయన వెంట బుద్ధ విహా ర్ ప్రతినిధులు నాగాబత్తుల ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డు1,57,000 రూ...



ఉప్పలగుప్తం (అఖండ భూమి)
ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామంలో వినాయ కుడు లడ్డు పాట 1,57,000 రూపాయలుకి,ఆకుల ఏడు కొండలు,నిమ్మకాయ చిన్న గంగాచలం,ఆకుల తమేష్ బ్రదర్స్,బసవా సింహాద్రి బ్రదర్స్ దక్కించుకున్నారు.

# ఆలమూరు శ్రీ లక్ష్మి గణపతి ఆలయం వద్ద ఘనంగా భారీ అన్నసంతర్పణ.



ఆలమూరు (అఖండ భూమి)
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం ఆలమూరు మెయిన్ రోడ్ లోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయం వద్ద బుధవారం భారీ అన్నసంతర్పణ జరిగినది. గణపతి నవరాత్రులనంతరం జరిగిన ఈ అన్నసంతర్పణకు వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాలు స్వీకరించారు. శ్రీ లక్ష్మి గణపతి ఆలయ నిర్మాణం జరిగిన తరువాత మొదటి అన్నసంతర్పణ. ఈ అన్నసంతర్పణను శ్రీ లక్ష్మి గణపతి ఆలయ కమిటీ వారు చాలా ఘనంగా జరిపించారని ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్రావు, తనయుడు సుధీర్ కుమార్ ఆలయ కమిటీ వారికి అభినందనలు తెలిపారు. గణపతి దేవుడి దర్శనం అనంతరం ఆలయ కమిటీ వారు డాక్టర్ చల్లాను, వారి తనయుడిని ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి కండువాలు కప్పి ఘనంగా సత్కరించారు. భోజనాలు చాలా బాగా పెట్టారని అన్నసంతర్పణకు వచ్చిన వారు చాలా సంతృప్తి వ్యక్తం చేసారు. గణపతి నవరాత్రులు సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ సంవత్సరం 13 అడుగుల వినాయకుడి మట్టి విగ్రహాన్ని ఈ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసినదే.
గణపతి నవరాత్రుల రోజులలో కమిటీ వారు ఆలయం వద్ద గణపతి హోమం, ఊంజల్ సేవ, బాలబాలికలచే సరస్వతి పూజలు చేయించినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిని పలువురు అభినందించారు.

# విశాలక్ష్మమ్మకు సిపిఎం, సిపిఐ నాయకులు ఘన నివాళి



తుగ్గలి (అఖండ భూమి)
పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి గారి కోడలు విశాల లక్ష్మమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి స్వగ్రామమైన ఎర్రగుడి గ్రామంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పీ రామచంద్ర సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ,గిడ్డయ్యలు, ఆ పార్టీ ల జిల్లా నాయకులు రాధాకృష్ణ, రామకృష్ణ, కేవీ నారాయణ, వీరశేఖర్, నరసింహ, రాజా సాహెబ్, రంగారెడ్డి, శ్రీరాములు ,కొండారెడ్డి లు విశాలక్ష్మమ్మ అంత్యక్రియలో పాల్గొని ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి, రామచంద్రాయలు మాట్లాడుతూ విశాలక్ష్మమ్మ మరణం బాధాకరమని ఆ కుటుంబానికి ప్రధాన సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు.

# ఫిజికల్ సైన్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహణ....




ఎస్ రాయవరం (అఖండ భూమి)
మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మవరం అగ్రహారం నందు ఫిజికల్ సైన్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం అనంతరం ఇటీవల అనకాపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులైన శ్రీ కె. సంపత్ (ఎస్ ఎ పి ఎస్ జడ్పీహెచ్ స్కూల్ ఉప్పరపల్లి బి శారద ని జడ్పీహెచ్ స్కూల్ ఎస్ ఎ పి ఎస్ రేవు పోలవరం రాంబిల్లి ,ఎస్. రాయవరం,ఎలమంచిలి మండలాలకు చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ ,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు సీనియర్ ఉపాధ్యాయులు రాజ్ కుమార్ , ప్రకాష్ , 3 మండలాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాంప్లెక్స్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సంపత్ మరియు శారద తమ జీవితాన్ని జీతాన్ని విద్యార్థుల కోసం కేటాయిస్తున్నారని ,పాఠశాలకు ఎనలేని సేవ చేస్తున్నారని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులే సమాజానికి మార్గ నిర్దేశకులని రాజకుమార్ తెలియజేశారు. అనంతరం సంపత్ మరియు శారద మిఠాయిలు పంచి ఉపాధ్యాయులతో ఆనందాన్ని పంచుకున్నారు

# హెచ్ఐవి పట్ల అవగాహన...

ఎస్ రాయవర (**అఖండ భూమి**)

మండలంలో వేమగిరి గ్రామంలో హెచ్.ఐ.వి . పట్ల అవగాహన నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో"మీకు తెలుసా బుధవారం న ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్ . గోవిందరావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వం లో" మీకు తెలుసా" జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ .ఇ. సి. క్యాంపెయిన్ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జనాభా లో హెచ్. ఐ.వి. మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అందించడం మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్. ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ప్రస్తుతం సీజనల్




వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, కలర్ వంటి, వ్యాధులు పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ .రాయవరంమండలం వేమగిరి గ్రామంలో ఎం. ఎల్. హెచ్. పి. ఎల్ . వీణ ఏ.ఎన్.ఎం. కె .విజయలక్ష్మి ఆశ వర్కర్ వై. దేవి అంగన్వాడి టీచర్ బి. వేణు మరియు రామయ్యపట్నం గ్రామంలో ఎం. ఎల్. హెచ్. ఎస్. శ్రీ కాంత్. ఏ.ఎన్.ఎం జి. ఆదిలక్ష్మి ఆశ వర్కర్ బి. వరలక్ష్మి గ్రామాలలో వార్డ్ మెంబర్స్, యూత్ మెంబర్స్ లింక్ వర్క్ స్కీమ్ సూపర్వైజర్ డి. రమణ లింక్ వర్క్ వై. అప్పనర్శ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# మండల స్థాయి ఆటల పోటీలు....

ఎస్ రాయవరం(**అఖండ భూమి**)




మండలంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 17 బాలురు ఆటల పోటీలు కోరుప్రోలు స్కూల్లో జరుగునని మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు మండల స్థాయి ఆటలు పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొరకు సెప్టెంబర్ 20 21 న తేదీల్లో నేను ఇచ్చినట్లు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఈ అప్పారావు తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి సత్తిబాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ వ్యాయామ ఉపాధ్యాయులు ఎం పీ సత్యనారాయణ మండల కోఆర్డినేటర్ కె శ్రీను అండర్ 14 బాయ్స్ 01.01.2011 తర్వాత పుట్టిన వారై ఉండాలి. మరియు కళాశాల విద్యార్థులు డైరెక్ట్ గా జిల్లా స్థాయిలో పాల్గొనాలి. ప్లేయర్ ఎంట్రీ మిడ్డే మీల్ అగ్విట్టన్స్ ప్రధాన ఉపాధ్యాయులు సంతకంతో తీసుకొని రావాలి అని తెలియజేశారు. అండర్ 14 17 కార్యక్రమంలో కబ్బాడి, వాలీబాల్, కోకో, షటిల్, చెస్, యోగ, అథ్లెటిక్స్, గేమ్స్ నిర్వహించబడునని తెలియజేశారు.

# గిరిజనులు ప్రాణాలంటే అంత చులకనా!

## మృతి చెందిన బాలిక కుటుంబాన్ని పరామర్శ

## ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)

తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో గిరిజన ప్రాంతం అంతా ఆతాకుతలమైన కూటమి ప్రభుత్వానం బాధ్యత లేకుండా వ్యవహరించిందని పాడేరు శాసనసభ్యులు విశ్వేశ్వర రాజు అన్నారు మండలంలో మారుమూల బూధ రాళ్ల పంచాయతీ గోధుమ లం క గ్రామానికి చెందిన పాంగి సన్యాసిరావు కాసులమ్మ దంపతులకు చెందిన హిందూజా (11) తుఫాను కారణంగా వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన కుటుంబాన్ని ఎమ్మెల్యే విశ్వేశ్వరరావు బుధవారం పరామర్శించారు అనంతరం తన సొంత నిధులు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ కేరళ మాదిరిగా అల్లూరి జిల్లాలో తుఫాను కారణంగా కొండ చరియలు విరిగిపడి గిరిజనులు పంట పొలాలు, పశువులు కొట్టుకుపోతే కనీస బాధ్యత లేకుండా కూటమి ప్రభుత్వ వ్యవహరిస్తుందని విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నష్టపోయిన గిరిజన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని అలాగే మృతి చెందిన కుటుంబానికి చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ మండల పార్టీ



అధ్యక్షులు జల్లి బాబులు, చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఏఎంసీ మాజీ చైర్మన్ జయంతి రాజులమ్మ ఎంపీటీసీ డివిజన్ అప్పారావు పిఏసిఎస్ మాజీ అ చైర్మన్ల సూరిబాబు జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ మండల కన్వీనర్ బండి సుధాకర్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగటి ముసలి నాయుడు బూతు కన్వీనర్ పోట్టుక పోతురాజు కొయ్యూరు ఎంపీటీసీ మల్లికార్జున్ బూధ రాళ్ల ఎంపీటీసీ వంతల కుమారి సీనియర్ నాయకులు ధూపం శ్రీను జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్ విద్యార్థి యువజన నాయకుడు సమిరెడ్డి కృప ఉప సర్పంచ్ సంజీవ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఉపాధి పనులపై ఎంపీడీవో సమీక్ష సమావేశం

తుగ్గలి (**అఖండ భూమి**)




ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలని ఎంపీడీవో కే సావిత్రి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనుల గురించి సమీక్షించిన ఆమె వచ్చే వారం చేపట్టబోయే పనుల గురించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలన్నారు. ముఖ్యంగా హార్టికల్చర్ క్రింద రైతులకు అవగాహన కల్పిస్తూ అర్హత ఉన్న ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలన్నారు. ప్రతి పనికి విధిగా ఫోన్‌లో ఫోటోలు, వీడియోలు తీసి భద్రపరచుకోవాలని అధికారులు అడిగినప్పుడు వాటిని ఆధారంగా చూపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రామకృష్ణ, ఈసీ ప్రదీప్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు , కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధగ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నైపుణ్య శశిక్షణ లేక వలసబాట పడుతున్న గిరిజన యువత

యర్రగొండపాలెం (**అఖండ భూమి**)

నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి కల్పన ద్యేయంగా గత టిడిపి ప్రభుత్వ హయాంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటిసి)ని యర్రగొండపాలెంలో ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా నైపుణ్య శిక్షణ తరగతులు లేక వైటిసి వెలవెలబోతోంది. యర్రగొండపాలెంలో నెలకొల్పిన వైటిసి భవనాలు బూత్ బంగ్లాగా మారాయి. వైటిసిలో టిడిపి ప్రభుత్వ హయాంలో అనేక ఉ పాధి శిక్షణ తరగతులు జరిగాయి. గిరిజన యువతకు కంప్యూటర్, హోటల్ మేనేజ్మెంట్, టైలరింగ్, ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. 2014 నుంచి 2019 వరకు గిరిజన యువతకు ఉపాధి శిక్షణ తరగతుల నిర్వహణతో వైటిసి కళకళలాడుతుండేది.

**రూ. మూడు కోట్ల వ్యయంతో..**

యర్రగొండపాలెంలో రూ. మూడు కోట్ల వ్యయంతో వైసీటీకి భవనాలు నిర్మించారు. వైటిసిల నిర్వహణ, అందులో పని చేస్తున్న ఉద్యోగుల జీతాల కోసం ట్రైకార్ నిధులను వినియోగించేవారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు రోజుకు రూ.160 చొప్పున సమకూర్చేవారు. రెండు నెలల కాలం శిక్షణ ఉండేది. శిక్షణ నిర్వాహణలకు రూ.10 వేలు చొప్పున వేతనం చెల్లించేవారు. శిక్షణ కోసం కంప్యూటర్లు, కుట్టు మిషన్లు సమకూర్చారు. ఇక్కడ శిక్షణ పొందిన పలువురు యువత హైదరాబాద్, బెంగళూరు, విశాఖపట్నం వంటి దూర ప్రాంతాల్లో ఉ పాధి కోసం వెళ్లి స్థిరపడ్డారు.

**ఐదేళ్లుగా మూత..**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది పాటు వైటిసిల నిర్వహణ సక్రమంగా సాగింది. ఆ తర్వాత కరోనా మహమ్మారి రావడంతో శిక్షణ నిలిపివేశారు. కోవిడ్ తగ్గుముఖం పట్టినా శిక్షణా కేంద్రం తిరిగి ప్రారంభించలేదు. ఐదేళ్లుగా ఉపాధి శిక్షణ లేక నిరుద్యోగ గిరిజన యువత నిరాశలో ఉన్నారు. ప్రస్తుతం రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన భవనాలు బోసిపోయి దర్శనమిస్తున్నాయి. గిరిజన యువతకు ఉపాధి శిక్షణ లేకపోవడంతో వలసలు వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది.



**గిరిజన యువత అధికంగా ఉన్నా...**

వైటిసిలలో ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహించడంలో గత వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించింది. జిల్లాలోనే అత్యంత వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎక్కువ మంది గిరిజన యువకులు పది, ఇంటర్మీడియట్, డిగ్రీ చదువులతో ఆపేసి ఖాళీగా ఉంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక, ప్రయివేటు ఉద్యోగానికి వెళ్లడానికి తగిన నైపుణ్యం లేక నిరుద్యోగ యువకులు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు. నాటుసారా తయారీ, విక్రయాలలో మునిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వైటిసికి పూర్వవైభవం వస్తుందనే ఆశతో గిరిజన యువకులు ఎదురు చూస్తున్నారు.

గిరిజన యువతకు తప్పని వలసలు హనుమయ్య, గిరిజనుడు, వైటిసిలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేకపోవడంతో శిక్షణ కరువైంది. గిరిజన ప్రాంతంలో యువత ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది. గిరిజన యువతకు ప్రభుత్వం నుంచి భరోసా కరువైంది.

గిరిజన యువతకు ఉపాధి శిక్షణ ఇవ్వాలి

అనిల్, గిరిజనుడు.

రాష్ట్ర ప్రభుత్వం వైటిసిలను తిరిగి ప్రారంభించి గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధిలో శిక్షణ ఇవ్వాలి. యర్రగొండపాలెంలో ఏర్పాటు చేసిన వైటిసి ఐదు మండలాల్లోని గిరిజన యువతీ యువకులకు ఎంతో ఉపయోగకరం. శిక్షణ పొందడం ద్వారా వీరికి ఉపాధికి అవకాశం ఉంటుంది.

# రాజకీయంగా ప్రకటన ఇవ్వలేని దద్దమ్మ రాజకీయాల్లో ఐరన్ లెగ్ "రాజులమ్మ"

## నియోజవర్గ టిడిపి మహిళా కార్యదర్శి "గర్రెంగి రాజేశ్వరి "

కొయ్యూరు అల్లూరి జిల్లా (**అఖండ భూమి**)



రాజులమ్మ నీవు ఏ పార్టీలో అడుగుపెడితే ఆ పార్టీ నామరూపాలు లేకుండా పోయాయని, రాజకీయాల్లో నీవోక ఐరన్ లెగ్ అని టిడిపి పాడేరు నియోజకవర్గ మహిళా కార్యదర్శి గర్రెంగి రాజేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు బుధవారం రాజేశ్వరి స్థానిక విలేకరులకు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ రాజులమ్మ రాజకీయాల్లో పెద్ద ఐరన్ లెగ్ అని ఆమె అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీలో చేర్చడంతో ఆ పార్టీ కనుమరుగైందని ఆ పార్టీలో ఉన్న నాయకులు కూడా కనుమరుగయ్యారని పేర్కొన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో ఆ పార్టీ నాయకులు పరిస్థితి కూడా అదే విధంగా తయారయింది అన్నారువైసిపి పార్టీకి వెళ్లిన అనంతరం మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తో కలిసి తిరిగి నా పాపానికి ఆమె పరిస్థితి ఏమైందో అందరికీ తెలిసిందే అని విమర్శించారు ఇక ప్రస్తుత ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వర రాజు తో పయనిస్తున్నావని ఆయన పరిస్థితి ఏంటో వేచి చూడాల్సిందేనని ఆమె అన్నారు ఒక మహిళ అయి ఉండి సాటి మహిళ మీద వ్యక్తిగత విషయాలు లేవనెత్తడం సమంజసం కాదని రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగతక విమర్శలకు దిగడం సమంజసం కాదన్నారు. నీ చరిత్ర నాతవరం మండలం సరుగుడు గ్రామం నుంచి మొదలైన ప్రయాణం నల్గొండ వరకు చేరిందని ఎవరి మీద ఎన్ని కేసులు పెట్టి ఎలా డబ్బులు వసూలు చేసావో చర్చించేందుకు నేను సిద్ధమని దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ఒక మహిళ అయి ఉండి సభ్యత సంస్కారం ఉన్న వ్యక్తినని, ఇకపై ప్రకటనలు రాజకీయంగా ఎలా ఇవ్వాలో చేతకాకపోతే ఇంట్లో కూర్చోవాలికానీ వ్యక్తిగత విషయాలు జోలికొస్తే నేను మాట్లాడాల్సి వస్తుందని ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు

# కొత్తపల్లి జలపాతం సుందరీకరణ పనులు వేగవంతం చేయండి.

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఆదేశం.

జి మాడుగుల (**అఖండ భూమి**)



కొత్తపల్లి జలపాతం సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశించారు. బుధవారం కొత్తపల్లి జలపాతాన్ని ఆయన సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి జలపాతాన్ని పర్యాటకులను మరింత ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కొత్తపల్లి జలపాతానికి ప్రధాన రహదారి నుండి నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అంతర్గత విద్యుదీకరణ పనులు, ప్లాంటేషన్, పెయింటింగ్ పనులను త్వరితగ తిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ టి. కొండయ్య పడాల్, టూరిజం మేనేజర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# పాల పళ్ళ రాతిదూలం విజేత యశ్వంత్ కుమార్ వృషభాలు

క్రిష్ణగిరి (**అఖండ భూమి**)



మండలంలోని పుట్లూరు గ్రామంలో శ్రీ మాతా మారెమ్మ అమ్మవారి జాతర సందర్భంగా బుధవారం రాష్ట్రస్థాయి పాలపళ్ళ వృషభాల రాతిదూలం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా చిన్న బావి మండలం పెద్ద దగడ గ్రామానికి చెందిన పోగుల యశ్వంత్ కుమార్ వృషభలు ప్రథమ స్థానంలో నిలిచి 25వేల రూపాయల నగదు బహుమతి దక్కించుకున్నాయి. నంద్యాల జిల్లా డోన్ మండలం కొత్తకోట గ్రామానికి చెందిన డాక్టర్ గురునాథ్ వృషభాలు రెండవ స్థానంలో నిలిచి 20వేల రూపాయలు నగదు కైవసం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కలుగోట్ల గ్రామానికి చెందిన రమేష్ నాయుడు వృషభాలు మూడవ స్థానంలో నిలిచి 15 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నాయి. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య వృషభాలు నాలుగవ స్థానంలో నిలిచి 12 వేల రూపాయలు, నగదు బహుమతి దక్కించుకున్నాయి. ఐదవ బహుమతిని అనంతపురం జిల్లా రాప్తాడు మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన బెల్లం లక్ష్మన్న కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కల్లకుంట్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు ల వృషభాలు సంయుక్తంగా పోటీలో పాల్గొని 10 వేల రూపాయలు నగదు సొంతం చేసుకున్నాయి. రాతిదూలం విజేతలకు ఆలయ కమిటీ నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు.

# స్వచ్ఛతాహి సేవ ప్రభుత్వ కార్యక్రమంలో నాయకులకు ఏమి పని?

**అధికార గర్వం తో స్టేజ్ పై నాయకుల బిల్డప్- కనిపించని గ్రామ సర్పంచులు**

**నాయకులని ప్రసన్నం చేసుకుంటున్న కార్యదర్శులు- ఇదేనా ప్రజా పాలన అని ప్రశ్నిస్తున్న మండల ప్రజలు**

బాపట్ల క్రైమ్ బ్యూరో **(అఖండ భూమి)**





రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం మండలంలో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కొన్ని గ్రామాలలో సర్పంచ్ లు రాకుండా ఇప్పటి టీడీపీ నాయకులు ఎత్తులు వేస్తున్నారు. దీనికి తగ్గట్టే కొన్ని సభల్లో ప్రజా ప్రతినిధులు కంటికే కరువయ్యారు. దీనికి ప్రధాన కారణం ఇప్పటి నూతన రాజకీయ రక్తం. గ్రామంలో ఏమి జరిగిన నాకే తెలియాలి అని కొందరు షాడో ఎం ఎల్ ఏ లు అధికారుల పై తీవ్ర వత్తిడి తెస్తున్నారు. దీనితో అధికారులు చేసేది ఏమి లేక స్థానిక షాడో నాయకులకు సలాం చేస్తూ కార్యదర్శులు గులాం చేస్తున్నారు. దీనికి నిదర్శనమే అల్లూరు గ్రామంలో నిర్వహించిన సభలో షాడో ప్రత్యక్షం అని అల్లూరు గ్రామస్తులు చెవులు కోరుకుంటున్నారు. ఇదేం పాలన గత పాలనలో నాయకులకు సంబంధం ఉంటేనే మీటింగ్ లకు హాజరు అయ్యే వారు. కానీ ఇప్పుడు కేవలం స్థానిక శాసన సభ్యుని పేరు చెప్పుకుని కొందరు పబ్బం గడుపుకుంటున్నారని మండలంలో జోరుగా చర్చ సాగుతోంది. ఇప్పటికైనా షాడోల ప్రతాపం పక్కన పెట్టకపోతే పార్టీ కి రాబోవు స్థానిక సంస్థల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుంది అని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారులారా నాయకుల అడుగులకు మాడుగుల వత్తే విధానం ఉన్నంతవరకు అబివృద్ధి కాదు కదా జరిగే పనులు కూడా పడకన పడటం ఖాయం. తస్మాత్ జాగ్రత్త

# నేరలు నియంత్రించేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి**

బెల్లంపల్లి **(అఖండ భూమి)**



తాండూరు సర్కిల్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు నియంత్రించేందుకు, ప్రజలకు దగ్గర అయ్యేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. బుధవారం రోజున మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.వి. కే 5 ఇంక్లైన్ గ్రామంలో రామగుండం కమిషనర్ వి. శ్రీనివాసరావు (ఐపీఎస్) ఐజి మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ గార్ల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో మాదారం ఎస్సై సౌజన్య ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను, ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ...నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా అనేవంటి విషయాలు తెలుసుకెందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజాలు గ్రహించాలని అన్నారు. మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగ హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వారి రక్షణ కోసం షి టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు. వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చేక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. మనం నివసించే గృహాపోకరణాల ఇంటి ముందు తో పాటు ప్రధాన కూడళ్ల వద్ద మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మీ గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. అలగే సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దని, ఎవరైనా సైబర్ నేరాల కు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యాసనల గురించి, ట్రాపిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తుకారం, పోలీస్ సిబ్బంది రమేష్ ,శశి కుమార్, అశ్విని, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాలు అందించాలి.

**జిల్లా కలెక్టర్ ఆశిష్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన, వసతి సౌకర్యాలు అందించాలని, నిరంతర హైజీన్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (లింగంపేట్) ను కలెక్టర్ తనిఖీ చేసారు. గురుకులంలోని తరగతి గదులు, డార్మెటరీ, వంటశాల, స్టోర్ రూం, లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ, మంచి విద్యను అభ్యసించాలి, ట్రిపుల్ ఐటి లో సీట్ సాధించే విధంగా విద్య ను అభ్యసించాలి అన్నారు. భోజనం ఎలా వుంది, విద్య బోధన ఎలా వుంది అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ రావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ప్రిన్సిపాల్ డా. వనిత, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాలు అందించాలి.



**జిల్లా కలెక్టర్ ఆశిష్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన, వసతి సౌకర్యాలు అందించాలని, నిరంతర హైజీన్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (లింగంపేట్) ను కలెక్టర్ తనిఖీ చేసారు. గురుకులంలోని తరగతి గదులు, డార్మెటరీ, వంటశాల, స్టోర్ రూం, లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ, మంచి విద్యను అభ్యసించాలి, ట్రిపుల్ ఐటి లో సీట్ సాధించే విధంగా విద్య ను అభ్యసించాలి అన్నారు. భోజనం ఎలా వుంది, విద్య బోధన ఎలా వుంది అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ రావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ప్రిన్సిపాల్ డా. వనిత, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.


# భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్యేయం...

**- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**

భద్రాచలం,**(అఖండ భూమి)**




మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ భద్రాచలం విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భద్రాచలంలోని పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేసింది అని, భద్రాచలం గోదావరి కట్టను ప్రతిష్ట పరిచే విధంగా అధికారులతో కార్యచరణ రూపొందిస్తున్నామని, భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను ప్రతిష్టపరిచేందుకు నిధులను విడుదల చేయడం జరిగిందని, అంతేకాకుండా భద్రాచలం స్మశాన వాటిక అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం విచ్చేసినప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస రెడ్డి, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాంద్ర నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భూక్య రంగ, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంక శ్రీనివాస్, దర్శి సాంబశివరావు, ఉబ్బా వేణు, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, బూర్గంపాడు మండల నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ, మహిళా కాంగ్రెస్ నాయకులు రూప దేవి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అయిన రైతులకు వెంటనే పంట రుణాలు ఇవ్వాలి

**- పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

పినపాక,**(అఖండ భూమి)**



రైతు రుణ మాపి అయిన రైతులకు వెంటనే పంట రుణాలు ఇవ్వాలని అలాగే పోడు భూమీ పట్టాలకు వ్యవసాయ రుణాలు ఇప్పించాలని ఎమ్మెల్యే అధికారులను కోరడమైనది. ఎమ్మెల్యే స్వయంగా ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ దగ్గరికి వచ్చి పట్టా రైతులకు, పోడు భూమి పట్టాలకు వ్యవసాయ రుణాలు ఇవ్వాలని కోరడమైనది. ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ వారికీ వెంటనే వ్యవసాయ రుణాలు మంజూరు ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రుణమాఫీ చేపించి వెంటనే వ్యవసాయ రుణాలు మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు అధికారులకు రామానుజవరం మాజీ సర్పంచ్ బాడీశ సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# క్రాంతి విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు




**- హాజరైన జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో బుధవారం భద్రాచలం మండల సేవల కమిటీ ద్వారా న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సమత మాట్లాడుతూ...పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు అందించటం ద్వారా చిన్నతనం నుంచి చట్టంపై అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం మెజిస్ట్రేట్ ఎమ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భారతదేశం తమ పౌరులకు అనేక చట్టాలను అందించిందని, వీటిపై ప్రతి పౌరుడికీ చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రైట్ టు ఎడ్యుకేషన్, బాల కార్మిక నిర్మూలన, పోక్సో, బాల్య వివాహాలు, వినియోగదారుల వ్యవస్థ, మాదకద్రవ్యాలు, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం వంటి అనేక విషయాలపై ఆయన మాట్లాడారు. ఆయా చట్టాలు ఏమి చెబుతున్నాయి అనే విషయమై మెజిస్ట్రేట్ అందరికి అర్థమయ్యే రీతిలో వివరించారు. చట్ట వ్యతిరేక కార్యాకలాపాలలో ఉంటే విద్యార్థుల భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చైతన్య, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు నాగ అంబేద్కర్, పడిసిరి శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, ఇతర న్యాయవాదులు, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్30,చలో హైదరాబాద్,

# ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయండి

## బెల్లంపల్లి సివిక్ కార్యాలయ ఆవరణలో పోస్టర్ విడుదల

## టీ.శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి,ఐ ఎఫ్ టి యూ

బెల్లంపల్లి **(అఖండ భూమి)**

బిజెపి మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసింది, స్వదేశీ, జాతీయత,దేశభక్తి, పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను,ఆస్తులను,సహజ వనరులను,ఖనిజ సంపదను,కార్పొరేట్ సంస్థల వారి ఆస్తులు,సంపదను పెంచింది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలపై కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను 4,లేబర్ కోడ్ లుగా మార్చి 40 కోట్ల కార్మిక వర్గ సంఘ హక్కు సమ్మె హక్కు ,పై దాడికి దిగింది కార్మిక వర్గ దేశవ్యాప్త నిరసనలు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాటి అమలు ఆపింది.మూడవ దఫా అధికారంలోనికి రాగానే 100 రోజులలో లేబర్ కోడ్ లను అమలు చేస్తానని ప్రకటించింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు గనులతో సహా అన్ని రకాల గనులను వేలం పాటలను పెట్టి ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారు.బ్రిటిష్ కాలం నాటి వలసవాద చట్టాలను సవరించి పౌరులకు స్వేచ్ఛ, స్వత్వర న్యాయం చేస్తామని మూడు నేర చట్టాలను సవరించి జూలై 1-2024 నుండి అమలు చేస్తున్నది.ఈ నేర చట్టాలలో 90% యధాతదంగా ఉంచి పేరు మార్చి సెక్షన్లు మార్చింది. వలస వాద చట్టాల కంటే మరింత ప్రమాదకరంగా సర్వాధికారాలు పోలీస్ యంత్రాంగానికి ఇచ్చింది. పౌరుల,సంఘాల,ప్రశ్నించే గొంతుకల,పార్టీలపై ఉక్కు పాదం మోపి అణిచివేసే విధంగా ఈ చట్టాలను సవరించింది.ప్రభుత్వ రంగ సంస్థలలో పర్మనెంట్ కార్మికులను తగ్గించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను నియమించారు.సమాన పనికి సమాన వేతనం లేదు,కనీస వేతనం అమలు జరగడం లేదు,ఇతర



చట్టబద్ధహక్కులు లేవు ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, కేజీబీవీ,తదితర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులను వెట్టి చాకిరితో పని చేపిస్తున్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా కనీస వేతనం 26 వేల కై, నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై మూడు నేర చట్టాల సవరణ రద్దుకై అసంఘటిత కార్మికులకు చట్టబద్ధహక్కులు, అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా (ఐ ఎఫ్ టి యూ) కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నది. ఈ కార్యక్రమంలో చరణ్,ఎం శ్రీనివాస్,దేవమ్మ,కరుణ, మైసక్క,పద్మ,పొసక్క,గణేష్, కొమురన్న,రాజేశ్వరి, కృష్ణవేణి,భూమయ్య, చంద్రకళ,అమృత,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు...

# దోమకొండ, బీబిపెట్ మండలాల్లో వినాయక శోభాయాత్ర.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



కామారెడ్డి జిల్లా దోమకొండ.బీబీపేట్ మండల్ ఈరోజు తొమ్మిది వినాయకుని మండపాల్లో పూజలు చేసి ఈరోజు వినాయక మండపాల నుంచి నిమగ్నం చేయడానికి బయలుదేరుతున్న దోమకొండ ,బీబీపేట గ్రామాలలో రాత్రి 7 గంటల సమయం నుండి ఈరోజు డీజే బ్యాండ్ బ్యాండు సప్పుడుతో 100 లోపల ఉన్న వినాయకులు మొత్తం పూర్తిగా నిమజ్జనం చేయడానికి గత సంవత్సరం లాగా ప్రతిసారి తొమ్మిది రోజులు నవరాత్రులు చేసుకుని నిమగ్నం చేయడానికి బయలుదేరుతూ ఉన్నాయి. విగ్నేశ్వరుడు ఇట్టి కార్యక్రమానికి పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుండి తొమ్మిది గ్రామాల నుండి చూడడానికి వచ్చిన భక్తులు అవునందున అతిపెద్ద పండగ భక్తులు నిన్న సాయంత్రం నుండి ఈరోజు సాయంత్రం వరకు వేరే ఊళ్ళల్లో కెళ్ళి వచ్చి ఇక్కడ భక్తిశ్రద్ధలతో చూడడానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# బెల్లంపల్లి ప్రజల చిరకాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

బెల్లంపల్లి **(అఖండ భూమి)**





అమృత్ పథకంలో భాగంగా 61.50 కోట్లతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి బెల్లంపల్లి పట్టణానికి గోదావరి నీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ ప్రజలందరికీ స్వచ్ఛమైన రక్షిత గోదావరి మంచినీటిని సరఫరా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు.బుధవారం బెల్లంపల్లి పట్టణ సమీపంలోని కన్నాల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద అమృత్ 2.0పథకం ద్వారా బెల్లంపల్లి పట్టణానికి త్రాగునీటి సరఫరా అభివృద్ధి పనుల భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని ఆయన అన్నారు.గత 20సంవత్సరాలుగా పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న మంచినీటి పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలో అందజేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే11నెలల్లో పట్టణంలోని సుమారు 50వేల ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. బెల్లంపల్లి అభివృద్ధి కోసం 4వందల కోట్ల రూపాయల నిధులు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ఆర్డిఓ హరికృష్ణ,చైర్ పర్సన్ జక్కుల శ్వేత,తాహసిల్దార్ జ్యోత్స్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,డిఈ మధుకర్, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ టవర్ ఏర్పాటులో రైతులను మోసం చేసిన గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం... మధ్య దళారులకు ప్రియా పిచ్చి రైతులకు మొండి చేయి..

# లబోదిబో మంటున్న రైతు నాగ మద్దయ్య .. పట్టించుకోని గ్రీన్ కో కంపెనీ మేనేజ్మెంట్..

వెల్దుర్తి **(అఖండ భూమి)**





రెక్కాడితే గాని డొక్కాడని పేద రైతు పై గ్రీన్ కో కంపెనీ విద్యుత్తు టవర్స్ ఏర్పాటు గుది బండలా తయారయింది. గ్రీన్ కోక్ కంపెనీ మేనేజ్మెంట్ మధ్య దళారులకు ప్రియారిటి ఇవ్వడంతో రైతులను మోసం చేశారు. అయితే రైతు మాత్రం తన పొలంలో విద్యుత్ టవర్ లైన్ వెళ్లడంతో రైతు పొలానికి విలువ పడిపోవడమే కాకుండా తీవ్రంగా నష్టానికి గురైన ఘటన పుల్లగుమ్మి గ్రామంలో రైతులు చవిచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే. గత సంవత్సరం క్రిందట గ్రీన్ కో కంపెనీ విద్యుత్ టవర్స్ లైన్ పొలాల మీదుగా తీసుకువెళ్లడం జరిగింది. అయితే గ్రీన్ కో కంపెనీ ప్రతి టవర్ కు 25 లక్షల రూపాయలు వెచ్చించి రైతులను ఒప్పించి విద్యుత్ టవర్ లైన్ ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఉంది. అయితే దీనికి విరుద్ధంగా మేనేజ్మెంట్ మధ్య గల వ్యవస్థలను ఏర్పాటు చేసుకొని రైతులను ముంచేశారు. అయితే ఒక్కో రైతుకు మాత్రం మూడు లక్షల నుండి 5 లక్షలు మాత్రమే నష్టపరిహారంగా చెల్లించి డాక్యుమెంట్ల పైన సంతకాలు చేయించుకొని ఇదిగో అదిగో అంటూ కాలం గడిపేశారు. తీరా చూస్తే రైతుకు మాత్రం విద్యుత్తు టవర్ గుండె పోటుగానే మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు 3 లక్షలు మాత్రమే ఇచ్చారని మరొకరికి 8 లక్షలు 10 లక్షలు ఇచ్చారని తెలిపారు. రైతులను మాత్రం కర్నూలు జిల్లాలో మాయ మాటలు చెప్పి మోసాలకు గురిచేసిన పై ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతులు రైతు సంఘాలు ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో రైతు పొలంలోని విద్యుత్ టవర్ కి ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ టవర్ లైన్ పై జిల్లా కలెక్టర్ తగు విచారణ చేసి మోసపోయిన రైతులందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బస్టాండ్, డిపోను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిలా **(అఖండ భూమి)**




కొత్తగూడెం బస్టాండ్ మరియు డిపోను కలెక్టర్ జితేష్ జి పాటిల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.బస్టాండ్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బిల్డింగ్ పైన ఉన్న స్లాబ్ పెచ్చులు పరిశీలించారు. పరిశుభ్రతపై అధునాతన పరికరాలను ఏర్పాటు చేసుకోవడానికి తగిన ప్రతిపాదన రూపొందించాలన్నారు. బస్టాండ్ లోపల ఉన్న క్యాంటీన్ టెండర్ పూర్తవగానే మహిళా శక్తికి కేటాయిస్తామన్నారు.

# అటవీ అధికారులు ఆహ్వానం మేరకు వనమహోత్సవం లో పాల్గొన్నాం

## జనసేన పార్టీ మండల నేతలు

## గడెం దొరబాబు, రేగుబళ్ళు సాంబ శివ

గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో ఎ ఎల్ పురం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇటివలన అటవీ అధికారులు జాతీయ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి వైకాపా ఎ ఎల్ పురం సర్పంచ్, ఎం పి టి సి లకు అధికారులు ఆహ్వానం పంపలేదని అధికారులను తప్పు పట్టడం ఎంత మాత్రం సమాజం కాదని స్ధానిక సర్పంచ్, ఎం పి టి సి లకు ప్రొటోకాల్ ప్రకారం అటవీ అధికారులు ఆహ్వానం పంపించారని కావాలని రాజకీయ దురుద్దేశంతో అధికారులను బలిపశువును చేస్తున్నారు. జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణేదల పవన్ కళ్యాణ్ గ్రామ స్వరాజ్యం గ్రామాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నాం అన్నారు. పార్టీ లు చూడకుండా అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందన్నారు. అధికారులను మధ్య ఇబ్బందులు గురు చేసేందుకు వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైకాపా నేతలు అసత్య ప్రచారాలు మానుకుని గ్రామ అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వానికి




సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాలాదుల ప్రసాద్ దుంగల రమేష్ పాల్గొన్నారు.

# సెప్టెంబర్30,చలో హైదరాబాద్, ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయండి

**- బెల్లంపల్లి సివిక్ కార్యాలయ ఆవరణలో పోస్టర్ విడుదల**

**- టీ.శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి,ఐ ఎఫ్ టి యూ**



బెల్లంపల్లి సెప్టెంబర్ 18(అఖండ భూమి):బిజెపి మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసింది, స్వదేశీ, జాతీయత,దేశభక్తి, పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను,ఆస్తులను,సహజ వనరులను,ఖనిజ సంపదను,కార్పొరేట్ సంస్థల వారి ఆస్తులు,సంపదను పెంచింది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలపై కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను 4,లేబర్ కోడ్ లుగా మార్చి 40 కోట్ల కార్మిక వర్గ సంఘ హక్కు సమ్మె హక్కు ,పై దాడికి దిగింది కార్మిక వర్గ దేశవ్యాప్త నిరసనలు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాటి అమలు ఆపింది.మూడవ దఫా అధికారంలోనికి రాగానే 100 రోజులలో లేబర్ కోడ్ లను అమలు చేస్తానని ప్రకటించింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు గనులతో సహా అన్ని రకాల గనులను వేలం పాటలను పెట్టి ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారు.బ్రిటిష్ కాలం నాటి వలసవాద చట్టాలను సవరించి పౌరులకు స్వేచ్ఛ, స్వత్వర న్యాయం చేస్తామని మూడు నేర చట్టాలను సవరించి జూలై 1-2024 నుండి అమలు చేస్తున్నది.ఈ నేర చట్టాలలో 90% యధాతదంగా ఉంచి పేరు మార్చి సెక్షన్లు మార్చింది. వలస వాద చట్టాల కంటే మరింత ప్రమాదకరంగా సర్వాధికారాలు పోలీస్ యంత్రాంగానికి ఇచ్చింది. పౌరుల,సంఘాల,ప్రశ్నించే గొంతుకల,పార్టీలపై ఉక్కు పాదం మోపి అణిచివేసే విధంగా ఈ చట్టాలను సవరించింది.ప్రభుత్వ రంగ సంస్థలలో పర్మనెంట్ కార్మికులను తగ్గించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను నియమించారు.సమాన పనికి సమాన వేతనం లేదు,కనీస వేతనం అమలు జరగడం లేదు,ఇతర చట్టబద్ధహక్కులు లేవు ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, కేజీబీవీ,తదితర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులను వెట్టి చాకిరితో పని చేపిస్తున్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా కనీస వేతనం 26 వేల కై, నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై మూడు నేర చట్టాల సవరణ రద్దుకై అసంఘటిత కార్మికులకు చట్టబద్ధహక్కులు, అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా (ఐ ఎఫ్ టి యూ) కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నది.ఈ కార్యక్రమంలో చరణ్,ఎం శ్రీనివాస్,దేవమ్మ,కరుణ, మైసక్క,పద్మ,పొసక్క,గణేష్, కొమురన్న,రాజేశ్వరి, కృష్ణవేణి,భూమయ్య, చంద్రకళ,అమృత,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు...

# బస్టాండ్, డిపోను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 18 (అఖండ భూమి) కొత్తగూడెం బస్టాండ్ మరియు డిపోను కలెక్టర్ జితేష్ జి పాటిల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.బస్టాండ్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బిల్డింగ్ పైన ఉన్న స్లాబ్ పెచ్చులు పరిశీలించారు. పరిశుభ్రతపై అధునాతన పరికరాలను ఏర్పాటు చేసుకోవడానికి తగిన ప్రతిపాదన రూపొందించాలన్నారు. బస్టాండ్ లోపల ఉన్న క్యాంటీన్ టెండర్ పూర్తవగానే మహిళా శక్తికి కేటాయిస్తామన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆయా విభాగాలకు సీనియర్ ప్రెసిడెంట్ ఖాళీలను భర్తీ చేయాలి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (అఖండ భూమి): కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల లో ఆయా విభాగాలకు సీనియర్ రెసిడెంట్స్ ఖాళీల భర్తీ కి అధికారులు తాజాగా ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులకు ఈ నెల 23 న వాక్-ఇన్ - ఇంటర్వ్యూ నిర్వచించునట్లు కామారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. అనటామి(1), బయో కెమిస్ట్రీ (1), ఫీషలోజి (1), మైక్రో బయాలజీ(1), ఫార్మకోలోజి(1), ఎస్పిఎం(1), పేరెన్సీ(1), మెడిసిన్(1), ఈఎన్ టి,(1), ఆప్టికల్ మోలోజీ(1), జనరల్ మెడిసిన్ (4), జనరల్ సర్జరీ (3), అర్థ పెడిక్(1), ఓబీజీ(5), పీడియాటరీస్(2), రెస్పెక్టరి మెడిసిన్(1), అనేస్తిమ(1), రేడియాలోజి (1) మొత్తం 28 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఎండి, ఎమ్మెస్, డిఎన్బి, పీజీ డిగ్రీ సీనియర్ రెసిడెంట్ పోస్ట్ క్వాలి ఫై 50% మార్కులు సాధించాలని పేర్కొన్నారు.


# క్రాంతి విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

**- హాజరైన జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 18(అఖండభూమి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో బుధవారం భద్రాచలం మండల సేవల కమిటీ ద్వారా న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సమత మాట్లాడుతూ...పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు అందించటం ద్వారా చిన్నతనం నుంచి చట్టంపై అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం మెజిస్ట్రేట్ ఎమ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భారతదేశం తమ పౌరులకు అనేక చట్టాలను అందించిందని,వీటిపై ప్రతి పౌరుడికీ చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రైట్ టు ఎడ్యుకేషన్,బాల కార్మిక నిర్మూలన,పోక్సో, బాల్య వివాహాలు, వినియోగదారుల వ్యవస్థ, మాదకద్రవ్యాలు,లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం వంటి అనేక విషయాలపై ఆయన మాట్లాడారు.ఆయా చట్టాలు ఏమి చెబుతున్నాయి అనే విషయమై మెజిస్ట్రేట్ అందరికి అర్థమయ్యే రీతిలో వివరించారు.చట్ట వ్యతిరేక కార్యాకలాపాలలో ఉంటే విద్యార్థుల భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చైతన్య,పట్టణ ఎస్సై విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు నాగ అంబేద్కర్,పడిసిరి శ్రీనివాసరావు,కోర్టు సిబ్బంది,ఇతర న్యాయవాదులు,పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాలు అందించాలి.. జిల్లా కలెక్టర్ ఆశిష్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 18 (అఖండ భూమి) : విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన, వసతి సౌకర్యాలు అందించాలని, నిరంతర హైజీన్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (లింగంపేట్) ను కలెక్టర్ తనిఖీ చేసారు. గురుకులంలోని తరగతి గదులు, డార్మెటరీ, వంటశాల, స్టోర్ రూం, లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ, మంచి విద్యను అభ్యసించాలి, ట్రిపుల్ ఐటి లో సీట్ సాధించే విధంగా విద్య ను అభ్యసించాలి అన్నారు. భోజనం ఎలా వుంది, విద్య బోధన ఎలా వుంది అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ రావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ప్రిన్సిపాల్ డా. వనిత, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ, బీబిపెట్ మండలాల్లో వినాయక శోభాయాత్ర.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18(అఖండ భూమి): కామారెడ్డి జిల్లా దోమకొండ.బీబీపేట్ మండల్ ఈరోజు తొమ్మిది వినాయకుని మండపాల్లో పూజలు చేసి ఈరోజు వినాయక మండపాల నుంచి నిమగ్నం చేయడానికి బయలుదేరుతున్న దోమకొండ ,బీబీపేట గ్రామాలలో రాత్రి 7 గంటల సమయం నుండి ఈరోజు డీజే బ్యాండ్ బ్యాండు సప్పుడుతో 100 లోపల ఉన్న వినాయకులు మొత్తం పూర్తిగా నిమజ్జనం చేయడానికి గత సంవత్సరం లాగా ప్రతిసారి తొమ్మిది రోజులు నవరాత్రులు చేసుకుని నిమగ్నం చేయడానికి బయలుదేరుతూ ఉన్నాయి. విగ్నేశ్వరుడు ఇట్టి కార్యక్రమానికి పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుండి తొమ్మిది గ్రామాల నుండి చూడడానికి వచ్చిన భక్తులు అవునందున అతిపెద్ద పండగ భక్తులు నిన్న సాయంత్రం నుండి ఈరోజు సాయంత్రం వరకు వేరే ఊళ్ళల్లో కెళ్ళి వచ్చి ఇక్కడ భక్తిశ్రద్ధలతో చూడడానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# బెల్లంపల్లి ప్రజల చిరకాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి






బెల్లంపల్లి సెప్టెంబర్ 18(అఖండ భూమి):అమృత్ పథకంలో భాగంగా 61.50 కోట్లతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి బెల్లంపల్లి పట్టణానికి గోదావరి నీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,పట్టణ ప్రజలందరికీ స్వచ్ఛమైన రక్షిత గోదావరి మంచినీటిని సరఫరా చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు.బుధవారం బెల్లంపల్లి పట్టణ సమీపంలోని కన్నాల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద అమృత్ 2.0పథకం ద్వారా బెల్లంపల్లి పట్టణానికి త్రాగునీటి సరఫరా అభివృద్ధి పనుల భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని ఆయన అన్నారు.గత 20సంవత్సరాలుగా పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న మంచినీటి పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలో అందజేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే11నెలల్లో పట్టణంలోని సుమారు 50వేల ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. బెల్లంపల్లి అభివృద్ధి కోసం 4వందల కోట్ల రూపాయల నిధులు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ఆర్డిఓ హరికృష్ణ,చైర్ పర్సన్ జక్కుల శ్వేత,తాహసిల్దార్ జ్యోత్స్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,డిఈ మధుకర్, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రుణమాఫీ అయిన రైతులకు వెంటనే పంట రుణాలు ఇవ్వాలి


**- పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



పినపాక,సెప్టెంబర్ 18 (అఖండ భూమి)రైతు రుణ మాపి అయిన రైతులకు వెంటనే పంట రుణాలు ఇవ్వాలని అలాగే పోడు భూమీ పట్టాలకు వ్యవసాయ రుణాలు ఇప్పించాలని ఎమ్మెల్యే అధికారులను కోరడమైనది.ఎమ్మెల్యే స్వయంగా ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ దగ్గరికి వచ్చి పట్టా రైతులకు,పోడు భూమి పట్టాలకు వ్యవసాయ రుణాలు ఇవ్వాలని కోరడమైనది. ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ వారికీ వెంటనే వ్యవసాయ రుణాలు మంజూరు ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు రుణమాఫీ చేపించి వెంటనే వ్యవసాయ రుణాలు మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు అధికారులకు రామానుజవరం మాజీ సర్పంచ్ బాడీశ సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం...

**- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**





భద్రాచలం,సెప్టెంబర్ 18(అఖండ భూమి)మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ భద్రాచలం విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం భద్రాచలంలోని పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు.భద్రాచలం రామాలయ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేసింది అని,భద్రాచలం గోదావరి కట్టను ప్రతిష్ట పరిచే విధంగా అధికారులతో కార్యచరణ రూపొందిస్తున్నామని, భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను ప్రతిష్టపరిచేందుకు నిధులను విడుదల చేయడం జరిగిందని, అంతేకాకుండా భద్రాచలం స్మశాన వాటిక అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని,ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం విచ్చేసినప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస రెడ్డి,టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,భూక్య రంగ,దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంక శ్రీనివాస్,దర్శి సాంబశివరావు,ఉబ్బా వేణు,సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, బూర్గంపాడు మండల నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ,మహిళా కాంగ్రెస్ నాయకులు రూప దేవి తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాలు అందించాలి.. జిల్లా కలెక్టర్ ఆశిష్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 18 (అఖండ భూమి) : విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన, వసతి సౌకర్యాలు అందించాలని, నిరంతర హైజీన్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (లింగంపేట్) ను కలెక్టర్ తనిఖీ చేసారు. గురుకులంలోని తరగతి గదులు, డార్మెటరీ, వంటశాల, స్టోర్ రూం, లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ, మంచి విద్యను అభ్యసించాలి, ట్రిపుల్ ఐటి లో సీట్ సాధించే విధంగా విద్య ను అభ్యసించాలి అన్నారు. భోజనం ఎలా వుంది, విద్య బోధన ఎలా వుంది అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ రావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ప్రిన్సిపాల్ డా. వనిత, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# నేరలు నియంత్రించేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి



బెల్లంపల్లి సెప్టెంబర్ 18(అఖండ భూమి):తాండూరు సర్కిల్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు నియంత్రించేందుకు,ప్రజలకు దగ్గర అయ్యేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.బుధవారం రోజున మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.వి. కే 5 ఇంక్లైన్ గ్రామంలో రామగుండం కమిషనర్ వి. శ్రీనివాసరావు (ఐపీఎస్) ఐజి మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ గార్ల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో మాదారం ఎస్సై సౌజన్య ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను,ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ...నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని,ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి,ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా అనేవంటి విషయాలు తెలుసుకెందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్,రిజిస్ట్రేషన్, పొల్యూషన్,ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలని,ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజాలు గ్రహించాలని అన్నారు. మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని,మహిళ పట్ల,చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక,శారీరకంగ హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వారి రక్షణ కోసం షి టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు.వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చేక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు,మహిళలు ఆపద సమయంలో,ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన,ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు.మనం నివసించే గృహౌపోకరణాల ఇంటి ముందు తో పాటు ప్రధాన కూడళ్ల వద్ద మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు.అందువల్ల ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.మీ గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు.తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. అలగే సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ,మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని,చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దని,ఎవరైనా సైబర్ నేరాల కు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు.బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యాసనల గురించి, ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తుకారం,పోలీస్ సిబ్బంది రమేష్ ,శశి కుమార్,అశ్విని, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ శాఖకు కళ్లకు గంతలు

## ఏకంగా విద్యుత్ఎనిమిది స్తంభాలు మాయం రాత్రికి రాత్రి తరలింపు



బాపట్ల క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 18 (అఖండ భూమి) : బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలంలోని సంగుపాలెం గ్రామంలో షాడో సర్పంచ్ అక్రమ లీలలు తవ్వే కొద్ది రోజురోజుకు ఒక్కొక్కటిగా బయటపడుతూనే ఉన్నాయి ఏకంగా సెంట్రల్ గవర్నమెంట్ విద్యుత్ శాఖకు సంబంధించిన ఎనిమిది విద్యుత్ స్తంభాలను సుమారు నెలరోజుల క్రితం రాత్రికి రాత్రి ఒడ్డుముక్కల,పొన్నూరు. తరలించి ఒక్కో పాత విద్యుత్ స్తంభాన్ని సుమారు 2000 రూపాయలు పైగానే అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు కొందరు బహిరంగంగా ఆరోపిస్తున్నారు ఈ విషయం కాస్త సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కెరల కొడుతుంది ఒక ప్రభుత్వం బాధ్యత కలిగిన శాఖలో విధులు నిర్వహిస్తూ పలు అక్రమాలకు తెర లేపటం ఏమిటని పలువురు మండిపడుతున్నారు. ప్రభుత్వ ప్రజా సొమ్ము అంటే ఇంత చులకన అంటున్న ప్రజలు ఇప్పటికైనా సదరు షాడో పద్ధతి మార్చు కోపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని హెక్కరిస్తున్న పరిస్థితి నెలకొంది ఈ షాడో కి మండల షాడో ఎం ఎల్ ఏ అండదండలు పుష్కలంగానేఉన్నాయని మండలంలో జోరుగా చర్చ ఇలాంటి కేటు గాళ్లకు ఆశ్రయం ఇస్తే పార్టీ మొత్తం దెబ్బకు తా... దొంగల ముఠా.... అనే విధంగా మారుతుంది అని పలువురు విశ్లేషకులు ముందే హెచ్చరికలు జారీ చేస్తున్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది స్పందించి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న విద్యుత్ స్తంభాలను తిరిగి రికవరీ చేయాలని ఇందుకు బాధ్యులైన ఎంతటి వారినైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పాల పళ్ళ రాతిదూలం విజేత యశ్వంత్ కుమార్ వృషభాలు



క్రిష్ణగిరి (అఖండ భూమి): మండలంలోని పుట్లూరు గ్రామంలో శ్రీ మాతా మారెమ్మ అమ్మవారి జాతర సందర్భంగా బుధవారం రాష్ట్రస్థాయి పాలపళ్ళ వృషభాల రాతిదూలం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా చిన్న బావి మండలం పెద్ద దగడ గ్రామానికి చెందిన పోగుల యశ్వంత్ కుమార్ వృషభలు ప్రథమ స్థానంలో నిలిచి 25వేల రూపాయల నగదు బహుమతి దక్కించుకున్నాయి. నంద్యాల జిల్లా డోన్ మండలం కొత్తకోట గ్రామానికి చెందిన డాక్టర్ గురునాథ్ వృషభాలు రెండవ స్థానంలో నిలిచి 20వేల రూపాయలు నగదు కైవసం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కలుగోట్ల గ్రామానికి చెందిన రమేష్ నాయుడు వృషభాలు మూడవ స్థానంలో నిలిచి 15 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నాయి. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య వృషభాలు నాలుగవ స్థానంలో నిలిచి 12 వేల రూపాయలు, నగదు బహుమతి దక్కించుకున్నాయి. ఐదవ బహుమతిని అనంతపురం జిల్లా రాప్తాడు మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన బెల్లం లక్ష్మన్న కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కల్లకుంట్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు ల వృషభాలు సంయుక్తంగా పోటీలో పాల్గొని 10 వేల రూపాయలు నగదు సొంతం చేసుకున్నాయి. రాతిదూలం విజేతలకు ఆలయ కమిటీ నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు.

# బంపర్ న్యూస్.. అప్పట్నుంచి ఉచిత సిలిండర్.. చంద్రబాబు ప్రకటన

(అఖండ భూమి): ఆంధ్రప్రదేశ్ మహిళలకు సీఎం చంద్రబాబు నాయుడు గుడ్ న్యూస్ వినిపించారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంపై కీలక కామెంట్స్ చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. పండుగ రోజున మొదటి సిలిండర్ అందిస్తామనన్నారు. ఎన్నికల ప్రచారంలో హామి ఇచ్చినట్లుగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# రాహుల్‌గాంధీపై బీజేపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం.. ఆత్రం సుగుణక్క





(అఖండ భూమి) సెప్టెంబర్ 18 ఆదిలాబాద్ గాంధీ కుటుంబంపై బీజేపీ నేతలు బురదజల్లడం బాధాకరం,క్షమాపణలు చెప్పకుంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం:కంది శ్రీనివాసరెడ్డి ఆదిలాబాద్ః ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి, ఎంపీ, శివసేన ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వాళ్లు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క,ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి,పేర్కొన్నారు.ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవా భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సెంట్రల్ యూనియన్ మినిస్టర్ రవనీత్ బిట్టు ఒక ప్రతిపక్ష నేతను పట్టుకుని టెర్రరిస్ట్‌గా అభివర్ణించడం తగదని అన్నారు. అహంకార పూరితంగా మాట్లాడడం సరికాదన్నారు. రాహుల్‌గాంధీ నాలుక కోసి తీసుకొస్తే నగదు బహుమతులు ఇస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు అనిల్ బొండె, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ బహిరంగంగా ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ప్రధానమంత్రి తర్వాత ఆ హోదా కలిగిన వ్యక్తిని కించపర్చుతూ వ్యాఖ్యలు చేయడం సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఇంకొ బీజేపీ నేత మాట్లాడుతూ..నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీకి పట్టిన గతే రాహుల్‌గాంధీకి పడుతుందని నిస్సుగ్గుగా మాట్లాడడం హేయనీయమన్నారు. ఇలాంటి నేతలతో బీజేపీ మరింత అప్రతిష్టపాలవుతోందని దుయ్యబట్టారు. మూర?త్వంగా, అహంకార పూరితంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పడం ఖాయమని జోస్యం చెప్పారు. దేశ స్వాతంత్రోద్యమంలో అసలు బీజేపీ పాత్రే లేదని మండిపడ్డారు. స్వాతంత్రం పోరాటంలో బీజేపీ నేతలెవరైనా ప్రాణాలు అర్పించారా అని ప్రశ్నించారు. మత విద్వేశాలు సృష్టించి రాజకీయంగా పబ్బం గడుపుకునేవారు దేశ సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రాణత్యాగాలు చేసిన గాంధీ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ హితవు పలికారు. అనుచిత వ్యాఖ్యలు చేసినవారిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా ఉద్యమిస్తామని తెలియజేశారు. ప్రధాని నరేంద్రమోడీ చర్యలు చేపట్టకపోతే వ్యాఖ్యలను సమర్థిస్తున్నట్టేనని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బీజేపీ నేతల దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ డౌన్ డౌన్ అంటూ పెద్దపెట్టున నిరసన నినాదాలతో హోరెత్తించారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆశమ్మ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, గిమ్మ సంతోష్ ,లోక ప్రవీణ్ రెడ్డి , కౌన్సిలర్లు బండారి సతీష్, ఆవుల వెంకన్న, ఇమ్రాన్, నాయకులు పోరెడ్డి కిషన్,డి రాజేశ్వర్, దాసరి ఆశన్న, రఫిక్, ఖయ్యూం,దర్శనాల చంటి, అంజద్ ఖాన్, ఆయాష్ ,దేశెట్టి ప్రభావతి, లతా, ఊయికే ఇందిర, జుబేదా,లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి లోకి చేరిన శివ పార్వతి పుత్రుడు..

**-9 రోజుల పాటు విశేష పూజల అందుకున్న బొజ్జ గణేశుడు..**

**-నిమజ్జనానికి తరలి వెళ్లిన భక్తజనం..**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 18 (అఖండ భూమి) ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్మూర్. మామిడిపల్లి. పెర్కిట్. కోటర్మూర్లలో శివ పార్వతి పుత్రుడు గణపతిని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలు. కుంకుమార్చన. అన్నదాన కార్యక్రమాలు చేసి 11వ. రోజు వినాయకుని మండపాల నిర్వాహకులు నిమజ్జనానికి ట్రాక్టర్లలో డీజె చప్పుళ్లతో. ఆడ మగ తేడా లేకుండా భక్తితో పులకించి డ్యాన్సులు చేస్తూ శోభయాత్రను నిర్వహించి గంగమ్మ ఒడిలోకి చేర్చారు. మంగళవారం ప్రారంభమైన నిమజ్జనాలు బుధవారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. యోగేశ్వర్ కాలనీలో దాసాంజనేయ శివ అన్నపూర్ణ ఆలయ అభివృద్ధి కమిటీ వారు ఏర్పాటుచేసిన వినాయకునికి కాలనీ మహిళలు. ఉత్సవ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాలు. కుంకుమార్చన. అన్నదాన కార్యక్రమం చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి 11వ. రోజు శివ పార్వతి పుత్రుడు బొజ్జ గణేశునికి గంగమ్మ ఒడిలోకి చేర్చేందుకు కాలనీ మహిళలు. ఉత్సవ కమిటీ సభ్యులు. ఆలయ కమిటీ సభ్యులు భక్తి పారవశ్యంతో డ్యాన్సులు చేస్తూ పెద్ద ఎత్తున తరలివెల్లి మామిడిపల్లి లోని చెరువులో నిమజ్జనం చేశారు. వినాయకుని నిమజ్జనాలకు మున్సిపల్ వారు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయగా. పోలీసు శాఖ వారు గట్టి బందోబస్తు మధ్య ఎలాంటి అపశృతి జరగకుండా భక్తులు వినాయకుని నిమజ్జనాన్ని పూర్తి చేశారు.

# రాష్ట్రంలో,గురుకుల వసతి గృహాల లో విద్యార్థిని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## డిఎస్ఓ ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డిమాండ్



బెల్లంపల్లి సెప్టెంబర్ 18(అఖండ భూమి):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది, తెలంగాణలో ఉన్నటువంటి గురుకుల వసతి గృహాల నందు చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటివరకు కాస్మోటిక్స్ బిల్స్ గాని స్కూల్ యూనిఫామ్ లు గాని అలాగే పిఈటి,కి సంబంధించిన ట్రాక్ షూట్లు, షూలు,ఇంతవరకు మంజూరు చేయలేదు దీని ద్వారా గురుకుల వసతి గృహాల్లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.ఒక ప్రక్క విద్యాహక్కు చట్టం తీసుకొస్తామని ప్రగల్భాలు పలికిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తున్నారనేది జగమెరిగిన సత్యం, ఎందుకంటే పాత దుస్తులే విద్యార్థిని విద్యార్థులు ధరించుకుంటున్నారు చినిగిన వాటిని కుట్టుకొని మరి వినియోగించుకుంటున్నారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల కళాశాలలో నందు మార్పులు తీసుకొస్తామని చెప్పిన మాటలు గాలికి వదిలేసి వారికి ఎలాంటి సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు స్కాలర్షిప్లు రావాల్సి ఉండేది అది కూడా రావడం లేదు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోను గురుకుల వసతి గృహాల్లో చదువుతున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్ లు పిఈ టి యూనిఫాం,షూలు, అలాగే దుస్తులు పెట్టుకోవడానికి ట్రంకు బాక్సులు,మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో విద్యార్థులతో చేపట్టే ఆందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని(డి ఎస్ ఓ) ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ హెచ్చరించింది...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, RNI, APTEL 2022 / 84042
"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARAPETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9441626873, 8333857773